# భయం.. భయం.. ఊబకాయం



**ఊబకాయంతో ఆరోగ్యానికి ముప్పు...**

**శారీరక శ్రమ లేకపోవడం, ఆహారపు అలవాటులో మార్పు**

**ఆరోగ్యకరమైన ఆహారం లేకపోవడం, రోజురోజుకు పెరుగుతున్న ఊబకాయగ్రస్తులు**

**బయటి ఆహారానికి మొగ్గు, సమాజంలో హేళన... హరిస్తున్న ప్రాణాలు**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**

నిత్యజీవితంలో ప్రతి ఐదు మందిలో ఇద్దరు వ్యక్తులు ఊబకాయంతో బాధపడుతూ ఆరోగ్యాన్ని గుల్లచేసుకుంటున్నారు. ఉబకాయం రుగ్మతగా భావించి సమాజంలో కొంతమంది హేళనకు గురవుతున్నారు. దీంతో ఊబకాయం ఉన్న వ్యక్తులు మానసికంగా కుంగుబాటుకు గురవుతున్నారు. సరైన ఆహారనియమాలను పాటించకపోవడంతో ఊబకాయాన్ని ఎదుర్కొంటున్నారు. ఆహార నియమాలను పాటించడంలో సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోకపోవడంతో ఊబకాయానికి గురై మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఒత్తిడిని తట్టుకోలేక కొంత మంది ఆత్మహత్య ప్రలోభాలకు గురవుతున్నారు. ఇటువంటి విధానాలకు స్వస్తిపలకాలంటే నిత్య జీవితంలో ఆహారపు అలవాట్లను మార్పు చేసు కోవడమే ఉత్తమమని స్విమ్స్ ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ వనజాక్షమ్మ అంటున్నారు.



వివరాలు ఇలా.. నిత్యజీవితంలో పట్టిపీడిస్తున్న రుగ్మతలలో ప్రధానమైనది ఊబకాయంగా పలువురు భావిస్తున్నారు. ఆహారపు అలవాట్లను విపరీతంగా పెంచుకోవడంతో శరీరంలో క్యాలరీల శాతం ఎక్కువై ఊబకాయానికి గురవుతున్నారు. దీంతోపాటు బయటి ఆహారానికే అలవాటు పడడంతో ఊబకాయం పెరిగిపోతోంది. దీంతో కూర్చున్న వ్యక్తి పైకి లేవలేకపోతున్నాడు. సమాజంలో ఉబకాయాన్ని ఒక హేళనగా చూస్తుండడంతో పలువురు మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారు. మన పూర్వీకులు పాటించిన పద్ధతులను పాటించక పోవడంతో ఊబకాయగ్రస్తులు విపరీతంగాపెరిగిపోతున్నారు. పూర్వీకులు కష్టించి పని చేయడంతో ఊబకాయానికి దూరంగా ఉండే వారిని పెద్దలు చెబుతున్నారు. ఆహారపు అలవాటులను సైతం

మిగతా 2లో

## కూరపాటి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన

# ప్రజాదర్బార్‌కు విశేష స్పందన

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గంలో నారాచంద్రబాబునాయుడు, లోకేష్ ఆదేశాలతో నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో కె.వి పురం మండలంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు విశేష స్పందన లభించింది. ప్రజా సమస్యలపై జరిగిన ప్రజాదర్బార్‌లో అనేక సమస్యలపై అర్జీలు సమర్పించారు. సుమారు 350 వరకు వచ్చిన అర్జీలలో ప్రధానంగాహౌసింగ్, రేషన్, పెన్షన్ మొదలైన సమస్యలపై స్థానికంగా ప్రజలు అర్జీలు ఇవ్వడం జరిగింది. ప్రజాదర్బార్‌లో ప్రజల నుండి అర్జీలు తీసుకొని క్షుణ్ణంగా వారి సమస్యలు విన్న కూరపాటి శంకర్ రెడ్డి సమస్యల పరిష్కారంపై భరోసా ఇచ్చారు. అంతరం ప్రభుత్వం ప్రతిఎకరాకు మూడు బస్తాల యూరియాను ఇచ్చే ప్రక్రియలో భాగంగా రైతులకు గుర్తింపు కార్డులను అందజేశారు. ప్రజాదర్బార్‌లో వచ్చిన అర్జీలపై సమస్యల పరిష్కారం దిశగా చర్యలు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, లోకేష్ ఆదేశాలతో ప్రతి శుక్రవారం నియోజకవర్గంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తామని, ఇందులో భాగంగా ఈరోజు కేవీపీ.పురంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రధానంగా ప్రజలు పెన్షన్లు, రేషన్‌కార్డులు, హౌసింగ్, రెవెన్యూ సమస్యలు ఇంకా ఈ మధ్య జరిగిన చెరువుకట్ట తెగిన ఘటన రాయలచెరువు బాధితులు మౌలిక వసతులు విషయంలో పడుతున్న ఇబ్బందులపై తమ దృష్టికి వచ్చాయన్నారు. సమస్యలపై వచ్చిన అర్జీలపై



మిగతా 2లో

# పరకామణి చోరీ కేసు మాజీ ఏవిఎస్ఓ అనుమానాస్పద మృతి

### తాడిపత్రి రైల్వే ట్రాక్‌పై శవమై తేలిన సతీష్‌కుమార్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుమల శ్రీవారి ఆలయంలో పరకామణి చోరీ కేసులో కీలకమైన తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ అసిస్టెంట్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ సతీష్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మరణించారు. ప్రస్తుతం ఆయన గుంతకల్లు రైల్వే జీఆర్పీ ఇన్ స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. అనంతపురం జిల్లా తాడిపత్రికి సమీపంలోని కోమలి గ్రామం సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ సమీపంలో ఏవీఎస్ఓ సతీష్ కుమార్ మృతదేహం శుక్రవారం కనిపించింది. ఆయన మృతదేహం వద్ద ఐడికార్డు కూడా పక్కనే పడి ఉంది. రక్తపు మడుగు లోపడిఉన్న టీటీడీ ఏవీఎస్ఓ సతీష్‌కుమార్‌ది గుర్తించారు. 2023 మార్చి నెలలో శ్రీవారి ఆలయ పరకామణిలో జీయంగార్‌మఠం ప్రతినిధి రవికుమార్ 920 డాలర్లు చోరీ చేస్తూ పట్టుబడ్డాడు. దీనికి సంబంధించి ఏవీఎస్ఓ సతీష్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఆయన పరకామణిలో చోరీకి పాల్పడిన పెద్ద జయ్యంగార్ మఠం ఉద్యోగి రవికుమార్‌తో తిరుపతి కోర్టులో రాజీ కుదుర్చుకోవడం ద్వారా కేసు మాఫీ చేసుకున్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఈ వ్యవహారం చోటుచేసుకుంది. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ కేసులో వాస్తవాలు తేల్చాలంటూ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టిటిడి ప్రస్తుత పాలకమండలి సభ్యుడు జి.భాను ప్రకాష్ రెడ్డి గవర్నర్ తోపాటు డిజిపికి కూడా ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత ఈ కేసుపై ఏపీ హైకోర్టులో ఓ వ్యక్తి పబ్లిక్ ఇంట్రెస్ట్ పిటిషన్ దాఖలు చేశారు. లోక్‌అదాలత్‌లో రాజీ చేసుకోవడంపై హైకోర్టు కూడా ఆగ్రహం





మిగతా 2లో

## ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ ఆధ్వర్యంలో

# మెగా ఉచిత మధుమేహ పరీక్ష



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి ప్రపంచ మధుమేహ దినోత్సవం2025 సందర్భంగా ఆస్టర్ నారాయణాద్రిహాస్పిటల్, వినాయకసాగర్ వాకర్స్ క్లబ్ లయన్స్‌క్లబ్ ఆఫ్ శ్రీశ్రీనివాస సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఉచిత మధుమేహ పరీక్ష శిబిరాన్ని వినాయకసాగర్ పార్క్, తిరుపతిలో శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 250మంది లబ్ధిదారులు పాల్గొని మధుమేహానికి సంబంధించిన

మిగతా 8లో

## ఘనంగా మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణస్వీకారోత్సవం

**ముఖ్యఅతిథిలుగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఉమ్మడి చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్, తుడా ఛైర్మెన్ దివాకర్ రెడ్డి, పూతలపట్టు ఎమ్మెల్యే మురళి**



8 లో

## కూరపాటి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు విశేష స్పందన

(మొదటిపేజీ తరువాయి)

తమ టీం పరిశీలించి స్థానిక నాయకుల ద్వారా అధికారుల దృష్టికి తీసుకుని వెళతామని అవసరమైతే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సత్యవేడు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు కార్యకర్తలు భారీగా తరలి వచ్చి తమ సమస్యలను తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన శంకర్ రెడ్డి సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** నేడు మూడో శనివారం కావున పలమనేరు విద్యుత్ 33కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు కారణంగా పలమనేరు అర్బన్, పలమనేరు రూరల్ మండలంలో ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ అంతరాయము ఉండును కావున ప్రజలు, విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా ఏడిఈ జీవన్‌కుమార్ ఒక ప్రకటనలో కోరారు.

## నేడు కార్వేటినగరం పంచాయతీకి ప్రభుత్వ విప్ రాక

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం.థామస్ శనివారం సాయంకాలం 6గంటలకు కార్వేటినగరం మండలం కారేటినగరం గ్రామపంచాయతీ పెద్ద హరిజనవాడ లో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఇల్లు కోల్పోయిన బాధితురాలు చిన్నక్కకి రూ.50వేలు ఫ్లడ్ రిలీఫ్ చెక్కు అందజేసే కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్ ప్రధాన కార్యదర్శి రాజేందర్రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ మండల, గ్రామ పంచాయతీలలో వివిధ పార్టీ పదవులు పొందిన ఎన్డీఏ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## సతీష్‌కుమార్ మరణం అనుమానాస్పదంగా ఉంది

### డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరస్వామి సన్నిధిలోని



పరకామణి దోపిడీ కేసు విషయంలో విచారణ జరుగుతున్న కీలక సమయంలో ఈ కేసులో నిందితులను గుర్తించి కేసు నమోదు చేసిన అధికారి పూర్వపు తిరుమల విజిలెన్స్ ఏవీఎస్ఓ సతీష్ కుమార్ తాడిపత్రి వద్ద రైలు పట్టాలపై అనుమానాస్పద స్థితిలో మృతదేహంగా కనిపించడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈ మరణంపై అనేక అనుమానాలు కలుగుతున్నాయని జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసులో కీలక సమాచారాన్ని సీఐడీకి అందించిన అధికారి ఇలాంటి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం యాదృచ్ఛికం కాదన్నారు. ఆయన ఇప్పటికే సీఐడీ అధికారులకు స్టేట్‌మెంట్ ఇచ్చి, తిరిగి స్టేట్‌మెంట్ ఇవ్వాల్సిన సమయంలో ఇలాంటి ఘటన జరగడం చాలా ప్రశ్నార్థకమని తెలిపారు.ఇది హత్యే అయ్యి ఉండే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. ఒకవేళ ఇది హత్య అయితే, దీని వెనుక ఉన్న ప్రతీ ఒక్కరినీ కఠినంగా శిక్షించాలని, ఒకవేళ ఉన్నతాధికారుల ఒత్తిడి వల్ల ఆత్మహత్య జరిగి ఉంటే, ఆ టార్చర్‌కు బాధ్యులైనవారిపై చర్యలు తీసుకోవాలని డీజీపీని డిమాండ్ చేశారు. అలాగే, ఈ కేసులో మరొక ముఖ్య పాత్రధారి రవికుమార్ ప్రాణాలకు ప్రమాదం ఉందని, విచారణ పూర్తయ్యే వరకు అతనిని పోలీసు కస్టడీలో సురక్షితంగా ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు బత్తిన మధుబాబు, తిరుపతి టౌన్ ప్రెసిడెంట్ రాజారెడ్డి, జిల్లా కార్యదర్శులు ఆనంద్, దేవర మనోహర్, రాష్ట్ర కార్యదర్శి అకేపాటి సుభాషిణి, రాష్ట్ర అధికారప్రతినిధి కీర్తన, నగరకార్యదర్శి రాజేష్‌ఆచారి పాల్గొన్నారు.

## ఎంపీపీ పదవికి వెంటనే రాజీనామా చేయాలి

**గంగాధర నెల్లూరు, మేజర్‌న్యూస్:** పాలసముద్రం మండల ఎంపీపీ పదవికి శ్యామల శివ



ప్రకాష్‌రాజు వెంటనే రాజీనామా చేయాలని మండల వైసీపీ అధ్యక్షులు తులసి యాదవ్ అన్నారు ఆయన శుక్రవారం నాడు పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ వైసిపి పార్టీ గుర్తులపై 6 మంది ఎంపీటీసీలు గెలుపొందారని అందరూ కలిసి పార్టీ తరఫున శ్యామల శివప్రకాశ్ రాజు ను ఎన్నుకున్నామని శివ ప్రకాష్ రాజు బిజెపిలో చేరారు కాబట్టి వెంటనే ఎంపీపీ పదవికి శ్యామల శివ ప్రకాష్ రాజు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అన్బలగన్ ఎంపీటీసీలు సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భయం .. భయం..ఊబకాయం

(మొదటిపేజీ తరువాయి)

పెద్దలు క్రమ పద్ధతిలో పాటించడంతో ఆరోగ్యంగా ఉండి ఆయు ప్రమాణాలను పెంచుకునే వారిని తెలుస్తోంది. ప్రస్తుత సమాజంలో ఇబ్బడి ముబ్బడిగా ఆహారపు అలవాట్లను విపరీతంగా పెంచుకోవడంతో ఊబకాయ వ్యాధిగ్రస్తులు విపరీతంగా పెరిగిపోతున్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలసి కింద కూర్చుని తిన్న సంఘటనలు లేకుండా పోయాయి. డైనింగ్ టేబుల్ లకు అలవాటు పడి కుర్చీలలో కూర్చునిఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఊబకాయానికి లోనవుతున్నారు. అదేవిధంగా మహిళలు సైతం ఇంటి ముందర చెత్తాచెదారాలను తొలగించడానికి పెద్దపెద్ద కట్టెలతో కూడిన చీపురులను వినియోగించడంతో శారీరక శ్రమ లేకుండా పోతుంది. దీని కారణంగా క్యాలరీల శాతం ఎక్కువ అయ్యే పరిస్థితులు మెండుగా ఉన్నాయని పలువురు భావిస్తున్నారు. ప్రతినిత్యం శారీరక శ్రమను అలవర్చుకొని ఆహారపు నియమాలను క్రమ పద్ధతిలో పాటిస్తే ఊబకాయాన్ని దూరంగా పెట్టవచ్చునని నిపుణులు అంటున్నారు.

**ఊబకాయం నియంత్రణ మన చేతుల్లోనే: డాక్టర్ వనజాక్షమ్మ, స్విమ్స్ కార్డియాలజిస్ట్...** సమ సమాజంలో ప్రతి ఒక్కరూ ఏదో విధంగా రుగ్మతలుకు గురై మానసిక ఆందోళనతో



సతమతమవుతున్నాడు. దీనికంతటికీ ఒత్తిడే కారణమని తన వాదన. ఆహారపు అలవాటులతోనే ఒత్తిడిని జయించవచ్చు. దీంతో గుండె జబ్బులు, ఊబకాయం లాంటి వ్యాధులకు దూరంగా ఉండవచ్చు. ప్రధానంగా ఆహారపు అలవాట్లను మార్చుకొని, యోగా లాంటి కార్యక్రమాలను దైనందిత జీవితంలో అలవాటు చేసుకుంటే రుగ్మతలకు దూరంగా ఉండవచ్చు. రోజులో ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక గంట యోగా కార్యక్రమాలను నిర్వహించే అలవాటులను ప్రతి ఒక్కరూ రోజువారి కార్యక్రమాల్లో భాగం చేసుకోవాలని సూచించారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ఆమె అన్నారు.

## పరకామణి చోరీ కేసు మాజీ ఏవిఎస్ఓ అనుమానాస్పద మృతి

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తం చేసి, దీనిపై విచారణ సాగించాలని కేసును సిఐడికి అప్పగించింది. ఏపీ సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ సారథ్యంలోని బృందం ఇటీవల తిరుమల ఆలయ పరకామణిని పరిశీలించింది. తిరుమల టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో రికార్డులను కూడా స్వాధీనం చేసుకుంది. ఈ కేసు దర్యాప్తు ప్రారంభం మరింత ముమ్మరం కానున్న నేపథ్యంలో పరకామణి చోరీ కేసులో ఫిర్యాదుతో కీలకంగా ఉన్న టీటీడీ మాజీ ఏవీఎస్ఓ వై.సతీష్ కుమార్ అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని రైల్వే ట్రాక్‌పై శవమై తేలాడు. ఇది టీటీడీ వర్గాల్లో సంచలనంగా మారింది. సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ తిరుపతిలో ఏర్పాటు చేసిన కార్యాలయంలో విచారణ సాగించారు. అందులో భాగంగా ఈ నెల 6 వ తేదీ మాజీ ఏవీఎస్ఓ సతీష్ కుమార్ ను కూడా విచారణకు పిలిచారు. కొన్ని గంటలపాటు అనేక ప్రశ్నలు అడిగి, వివరాలు సేకరించారని తెలిసింది. టీటీడీ ఏవీఎస్ఓ సతీష్ కుమార్ అనుమానాస్పద రీతిలో మరణించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈయన ఆత్మహత్య చేసుకున్నాడా? అసలు కారణం ఏమిటమనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది, టీటీడీ మాజీ ఏవీఎస్ఓ ఆత్మహత్య చేసుకున్నారనే సమాచారం తెలియడంతో శ్రీవారి క్షేత్రంలోని అధికారులు, సిబ్బంది మధ్య ఇదే ప్రధాన చర్చనీయాంశంగా మారింది.

## కుష్టు వ్యాధి అంటువ్యాధి కాదు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో బొమ్మసముద్రం ఆరోగ్య వైద్య కేంద్రంలో కుష్టి వ్యాధి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి బొమ్మసముద్రం ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ రశ్మిత పాల్గొన్నారు. డాక్టర్ రష్మిత మాట్లాడుతూ కుష్టి వ్యాధి ఒక భయం వ్యాధి కాదు. కుష్టువ్యాధి ప్రజలలో అవగాహన పెంచేందుకే గ్రామ పంచాయతీ ప్రాంగణంలో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు. కుష్టువ్యాధి అంటే చాలామంది భయపడుతున్నారు. ఇది పూర్తిగా నయమయ్యే వ్యాధి ముందుగానే గుర్తిస్తే ఏ సమస్య ఉండదని తెలిపారు. స్పష్టత వెంటనే సోకే వ్యాధి కాదు, శరీరంపై నొప్పిలేని, తెల్లటి,ఎర్రటి,మచ్చలుగా కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని వైద్యుల ద్వారా పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. కుష్టి వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వమే ఉచితంగా మందులను పంపిణీ చేస్తుంది. కుష్టు వ్యాధిగ్రస్తులను దూరంగా పెట్టడం తప్పు వారికి సహాయం చేయాలి ఇది చికిత్సతో నయమయ్యే వ్యాధి ఆశా వర్కర్లు మరియు వైద్య బృందం ప్రతి కుటుంబానికి వెళ్లి



గడపగడపకు స్క్రీనింగ్ నిర్వహిస్తామని డాక్టర్ తెలిపారు లక్షణాలను గుర్తించేందుకు పోస్టర్లను మరియు పుస్తకలను పంచి అవగాహన ర్యాలీ నిర్వహిస్తామన్నారు గ్రామంలో ఎవరైనా లెప్రసి లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలని ఆశ వర్కర్లకు సూచించారు ప్రతి ఒక్కరు లెప్టసిపై పాత భయాలు అపోహాలు మాని వైద్యులకు సమాచారం అందించాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రష్మిత, స్టాఫ్ నర్స్ లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని గిరిజన పిల్లలు ప్రతి రోజు మూడు కిలోమీటర్ల మేర నడిచి పాఠశాలకు వెళ్లి విద్యార్థుల కు సైకిళ్లు పంపిణీ చేసి రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల దాతృత్వాన్నిచాటుకున్నారు. బాలల దినోత్సవం పురపురస్కరించుకొని కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి కేవిఎన్ కుమార్ ఆధ్వర్యంలో రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్‌నాథ్ లింగుట్ల హాజరై 30మంది విద్యార్థులకు సైకిళ్లు పిల్లలకు అందజేశారు. డిఇఓ మాట్లాడుతూ విద్యకు గిరిజన బాలి బాలికలు కాకూడదన్న ఉద్దేశంతో వారికి సైకిళ్ళు అందించి మానవత్వం చాటుకున్న దాత డాక్టర్ రమేష్‌నాథ్ లింగుట్లను అభినందించారు. జాతీయ విధానాన్ని చేరుకునేందుకు సైకిళ్ళు ఎంతో దోహదపడతాయని తెలిపారు. దాత రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల మాట్లాడుతూ చిన్న సమస్యలతో దూర ప్రాంతాల నుంచి నడిచి వెళ్లే విద్యను అభ్యసించే గిరిజన విద్యార్థులు ఉన్నత



విద్యావంతులుగా ఎదిగిసమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష సెక్టోరిల్ ఆఫీసర్ గౌరీ శంకర్ రావు, జిల్లా సమగ్ర శిక్ష అధికారులు శివశంకర్, సురేష్, డాక్టర్ సుధాకర్‌నాయుడు, మీనాక్షి, పుష్ప భువనేశ్వరి, ధనంజయ నాయుడు, రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ మొర్రిమేకల దేవరాజులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ రాజేంద్ర చెట్టి, వేమన విజ్ఞాన కేంద్రం మల్లారపు నాగార్జున, దివ్యాంగ్ సంస్థ మునిలక్ష్మి,జన విజ్ఞాన వేదిక రెడ్డప్ప, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వెంకటరెడ్డిపాలెంలో బాలల దినోత్సవం

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని వెంకటరెడ్డిపాలెం అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం బాలల దినోత్సవం జరిగింది. అంగనవాడి టీచర్ చెన్నమ్మ మాట్లాడుతూ దేశ నాయకులు గురించి వివరిస్తూ ముఖ్యంగా నవంబర్ 14 చాచా నెహ్రూ పిల్లలకు వివరించారు. జవహర్ లాల్ నెహ్రూ మన దేశానికి మెట్టమొదటి ప్రధాని. గాంధీజీకి రాజకీయ వారసుడు. నెహ్రూకి చిన్నపిల్లలు అంటే చాలాఇష్టం కాబట్టి నెహ్రూని చాచా నెహ్రూ అని అంటారు. చాచా అంటే చిన్నాన్న అని చెప్పాలి. ఆయన పుట్టిన రోజైన నవంబరు 14 బాలల దినోత్సవం దేశమంతటా జరుపుకుంటాము. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్త చెన్నమ్మ, ఆయా ఎ సుదమ్మ, భవిత స్కూల్ ఆయమ్మ కాటమ్మ, పిల్లలు, తల్లులు సమక్షంలో వేడుకను జరుపుకున్నారు.



## బాలసదన్‌లో బాలల దినోత్సవం

**గూడూరు, మేజర్‌న్యూస్:** బాలల దినోత్సహము సందర్భంగా గూడూరు లోక్‌అదాలత్ మండల్ లీగల్ సర్వీస్ ఆధ్వర్యంలో బాలసదన్‌లో కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం కమిటీ ఛైర్మన్ మరియు ఏడవ అదనపు జిల్లా జడ్జి కె వెంకట నాగపవన్ సూచనల మేరకు బాలసదన్‌లో చిల్డ్రన్స్ డేను జరుపుకోవడమైది. పిల్లలకు మంచి సందేశాలు అందిస్తూ పళ్ళు బిస్కెట్, చాక్‌లేట్లు పంచారు. ఈ కార్యక్రమమునకు పీనల్ అడ్వకేట్ ఎస్‌కె మహబూబ్ బాషా ఎస్‌డి గౌస్ మొహిద్దీన్ బాలసదన్ బాధ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.




## నేటి బాలలే రేపటి భావిభారత భాగ్యవిధాతలు

**కార్వేటి నగరం (మేజర్‌న్యూస్):** స్వాతంత్ర్య భారత మొదటి ప్రధాని పిల్లల చాచా నెహ్రూ జయంతి జాతీయ బాలల దినోత్సవం మండలంలో ఉన్న ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. నేటి బాలలే రేపటి భావిభారత భాగ్యవిధాతలు అన్న చాచానెహ్రూ మాటలను నిజం చేసేలా ప్రతివిద్యార్థి కష్టపడి చదవాలని హెచ్‌ఎం నాధముని రెడ్డి పేర్కొన్నారు. వివిధ ఆహ్లాదానంద, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. మధ్యాహ్న భోజనంలో పోషక ప్రోటీన్ శుభదిన్ ఆహారాన్ని అందించారు. హ్యాపీ చిల్డ్రన్స్ డే ఆంగ్ల అక్షర క్రమాన్ని త్రివర్ణ రంగులతో విద్యార్థులు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు కోటేశ్వరరావు, శేఖర్, పారిజాతం, చంగల్‌రాజు, మహాలక్ష్మి లలిత మోహనకుమారి నరేంద్ర కుమార్, ఉపాధ్యాయులు సరస్వతి, కళైవాణి, రవి, రాములు, కిషోర్‌కుమార్, రంజిత్‌కుమార్, బొజ్జ రాము, పాఠశాలకమిటీ సభ్యులు చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.



## చిలక మహాలక్ష్మి సేవలో మాజీ ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పార్వతి, లక్ష్మి, సరస్వతి, స్వరూప చిరక మహాలక్ష్మి అమ్మవారి నూతనఆలయం శ్రీకాళహస్తి మాజీశాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూర తారక శ్రీనివాసులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో చిరకమహాలక్ష్మి దేవాలయం కమిటీ సభ్యులు చంద్రశేఖర్ నాయుడు, రఘు నాయుడు, రమణ రెడ్డి, లోకేష్ నాయుడు, పట్టణ ప్రముఖులు శ్రీవారి సురేష్, బుల్లెట్ జయశ్యామ, ఆవుల శ్రీనివాసులు, మణి, బాలగౌడ్, సుధీర్, ప్రసాద్ పాల్గొన్నారు.



## దేశ భవిష్యత్తుకు రధసారథులు, వారదులు బాలలే

**తడ, మేజర్‌న్యూస్:** బాలల దినోత్సవం సందర్భంగా, చాచా నెహ్రూ జన్మదిన వేడుకలను తడ మండలంలోని అండగుండాల గ్రామంలో ఉన్న మోడల్ ప్రైమరీస్కూల్‌లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘురామయ్య ఆధ్వర్యంలో నెహ్రూ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నీలి సుజాత, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ మోహన ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘురామయ్య దేశ భవిష్యత్తుకు రథసారథులు, వారదలు నేటి బాలలే అని చాచా నెహ్రూ బాలలకి ఎంత ఇష్టమో తెలుపుతూ బాలలతోనే ఈ దేశ భవిష్యత్తు ఉంటుందని, చాచా నెహ్రూ వారసులుగా పిల్లల సంతోషాలు పూయిస్తూ ఉన్నత స్థితిలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమం 5వ తరగతి చిన్నారులు జోవిత, రజనీ, తీక్షిత, జయశ్రీ సభ నిర్వహించడంతో ఈ చిన్నారులను అందరు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు షేక్ ఉస్మాన్ బాషా, సుజన్, మంజుభార్గవి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## యువతి కళావతి అదృశ్యం

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంకు సంబంధించిన గోవర్ధనగిరి గ్రామనివాసి షణ్ముగం కుమార్తె, కళావతి(30). ఈమె గురువారం మధ్యాహ్నం నుండి కనబడుటలేదని శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో కళావతి తండ్రి షణ్ముగం ఫిర్యాదు చేశారు. కళావతి తండ్రి షణ్ముగం ఫిర్యాదు ద్వారా సీఐ కత్తి శ్రీనివాసులు ఆదేశాల ద్వారా ఎస్ఐ టి.ప్రసాద్ కేసు నమోదు చేయడమైనది.

## క్యాంపు కార్యాలయంలో పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** స్వర్ణంధ్ర విజన్-2047లో భాగంగా కాన్సిట్యూన్సీ విజన్ మేనేజ్మెంట్ సిస్టమ్ వెబ్‌సైట్‌ను ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ క్యాంప్‌కార్యాలయంలో ప్రారంభించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల అర్జీలను తీసుకుని సంబంధిత అధికారులకు వీలైనంత త్వరగా పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా జాతీయ ఆర్చరి పోటీలలో గూడూరు నుండి ఎంపికైన ఎస్ఎస్ స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులకుమెడల్స్‌ను అందించారు. మరిన్ని పతకాలు సాధించి గూడూరుకు గుర్తింపుతీసుకురావాలన్నారు. తిరుపతి వెళ్లిన ఎంఎల్ఏ గూడూరు పట్టణంలో ఏర్పాటు చేస్తున్న సెంట్రల్ లైటింగ్ ప్రారంభోత్సవంకు రావాలని తుడా ఛైర్మెన్ దాలర్ దివాకర్‌రెడ్డిని కలిసి ఆహ్వానించారు.



## విక్రమ సింహపురిలో పీజీ కోర్సులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** విక్రమ సింహపురి విశ్వ విద్యాలయంలో అన్ని విభాగాలలో పిజి కోర్సులు అందుబాటులో ఉన్నట్లు కళాశాల ప్రొఫెసర్ సిహెచ్ విజయ తెలిపారు. శుక్రవారం డిఆర్‌డబ్ల్యు కళాశాలలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం నందు విద్యార్థులకు అందుబాటులో ఉన్న పీజీ కోర్సులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కోర్సుల వివరములతో పాటుగా మెరైన్ బయాలజీ కోర్స్ నందు విద్యార్థులకు లభిస్తున్న ఉపాధి అవకాశములు మరియు ఈ కోర్సులో సీటు సాధించిన 15 మంది మెరిట్ విద్యార్థులకు నెలకు పదివేల రూపాయల ఫెలోషిప్, పది నెలల పాటు రెండు సంవత్సరాలు అందిస్తున్నట్లుగా తెలియజేశారు. చదువుకుంటుండగా నాలుగవ సెమిస్టర్‌లో ఇంటర్న్‌షిప్ చేస్తున్నప్పుడు ఆరు నెలల పాటు ప్రతినెల రూ.5వేలు చెల్లిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయానికి సంబంధించిన ప్రొఫెసర్ సిహెచ్ విజయ, డాక్టర్ హనుమా రెడ్డి డాక్టర్ వెంకట్రాయులు, డిఆర్‌డబ్ల్యు కళాశాల ప్రిన్సిపల్ రొటేరియన్ హనుమంతరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ గాయత్రి, పాల్గొన్నారు.



## శ్మశాన స్థలసమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి

**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సమస్యాత్మకంగా ఉన్న స్మశానాలు పరిష్కరించాలని జనసేన నాయకులు ఎంఎల్ఏకి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో జనసేన నాయకులు కోగిలి గ్రామంలో హరిజనవాడ శ్మశానంకు వెళ్ళే రోడ్డును అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే పాసీం సునీల్ కుమార్ కు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు విజ్ఞప్తి చేశారు. కోగిలి గ్రామంలో మృతి చెందిన వారిని శ్మశానంకు తీసుకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం సరిగా లేక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. చిన్నపాటి వర్షానికి శ్మశానంకు వెళ్ళే దారిలో నడుము లోతు నీరు నిలబడడం ఆ నీటిలోనే మృతదేహాన్ని తీసుకు వెళ్ళాల్సి వస్తుందన్నారు. స్మశానానికి ప్రహరీగోడ నిర్మించాలని కోరారు. గూడూరు మండలం చవటపాలెం నుంచి దివిపాలెం వెళ్లే మార్గంలో రోడ్డును గత ప్రభుత్వం అభివృద్ధి పరచకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారనీ కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రోడ్ల అభివృద్ధి కొరకు కృషి చేయాలని జనసేన పార్టీ తరపున వినతిపత్రం అందచేయగా అందుకు స్పందించిన ఎంఎల్ఏ సునీల్ కుమార్ విందూరు రోడ్డుకు నిధులు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని అలాగే కోగిలి శ్మశాన స్థలం అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విజయ్, సాయికిరణ్, నవీన్ కుమార్, కార్తీక్, రవి, సునీల్, లతీఫ్, వినోద్ పాల్గొన్నారు.





## ఆర్టీసీ డిపో వద్ద కార్మికుల ధర్నా

**వాకాడు మేజర్‌న్యూస్:** విద్యుత్ బస్సులను ఆర్టీసీ సంస్థకు అప్పగించాలని స్టాఫ్అండ్ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ కార్మికులు శుక్రవారం గ్యారేజ్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ యూనియన్ నాయకులు మాట్లాడుతూ సమస్త కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలన్నిటిని ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో కార్యదర్శి షేక్ వజీర్, డిపో అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, కోశాధికారి కె.వి.సుబ్బయ్య, కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలలు హక్కులు వారోత్సవాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సార్వత్రిక బాలలు హక్కులు పరిరక్షణ వారోత్సవంలో భాగంగా జాతీయ బాలలు దినోత్సవం ప్రగతిసంస్థ ఆధ్వర్యంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పల్లంలో ఘనంగా నిర్వహించారు. నవంబర్ 14 నుండి నవంబర్ 20వ తేదీ వరకు వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాల్లో అవగాహన ర్యాలీలు, పాఠశాలల్లో సెన్సిటైజేషన్ సెషన్లు, బాల స్నేహపూర్వక సమావేశాలు, పోస్టర్‌ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, బాల్యవివాహం, బాలకార్మికులు, అక్రమ రవాణా, విద్యా హక్కు, భద్రత వంటి అంశాలపై విస్తృత కార్యకలాపాలు నిర్వహిస్తామన్నారు. ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ మాట్లాడుతూ యు.ఎన్.సి.ఆర్.సి ఒప్పందం గురించి, బాలల హక్కుల గురించి వివరించారు. ప్రధానోపాధ్యాయులు ఆనంద్ మాట్లాడుతూ పిల్లలు హక్కులతో పాటు తమ బాధ్యతలను కూడా గుర్తుపెట్టుకోవాలన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలలో విజేతలైన పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ శిరీష, కమ్యూనిటీ ఆర్గనైజర్ మురగయ్య వెంకటేష్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రత్నమ్మ, హిమబిందు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బీహార్‌లో బీజేపీ గెలుపుతో సంబరాలు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** బీహార్‌లో భారతీయజనతాపార్టీ గెలుపుపై చిట్టమూరులో ఆ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. బిజెపి చిట్టమూరు మండల మాజీ అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి మిఠాయిలు, స్వీట్లు పంచిపెట్టారు. బీహార్ గెలుపుపై హర్షం వ్యక్తం చేసి, విలేకరులతో మాట్లాడారు. బీహార్ విజయం ప్రజా విజయమన్నారు. రాహుల్ గాంధీ ఈవీఎం ట్యాంపరింగ్, ఓట్ చోరీ పేరుతో పనిగట్టుకుని ప్రచారం చేసిన విమర్శలకు బీహార్ ప్రజలు మాత్రం మోది (దిల్‌చోరీ) ప్రజల మనసును గెలుచుకున్నారన్నారు. మోడీ ప్రజారంజక పాలన, అభివృద్ధి, సంక్షేమమే తిరుగులేని ప్రధానిగా వరుస విజయాలతో దూసుకుపోతున్నారన్నారు. సీనియర్ నాయకులు ముద్దురెడ్డి వెంకట సుబ్బారెడ్డి, నాయకులు మల్లి శ్రీనివాసులు, కమతం వెంకటేశ్వర్లు, దరఖాస్తు చిన్న చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులు ముత్యాలయ్య, పలువురు కార్యకర్తలు సంబరాలలో పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన నారాయణ ప్రీమియర్ లీగ్

- క్రీడలతో మానసిక దృఢత్వానికి దోహదం
- శాప్ చైర్మన్ రవి నాయుడు
- విద్యార్థుల ప్రతిభ ప్రదర్శనలు అద్భుతీయం
- నారాయణ డిజిఎం కొండలరావు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** క్రీడలతో విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, శారీరక, మానసిక దృఢత్వానికి దోహదపడతాయిఅని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు అన్నారు. నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శ్రీనివాస మంగాపురంలో నారాయణ పాఠశాలలో రెండు రోజులు పాటు నిర్వహించిన జిల్లా స్థాయి అంతర్ కళాశాల క్రీడా పోటీలు నారాయణ ప్రీమియర్ లీగ్-2025 శుక్రవారం ఘనంగా ముగిశాయి. ముగింపు వేడుకకు శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలను అద్భుతంగా ప్రదర్శించారని కొనియాడారు. నారాయణ విద్యాసంస్థలో నాణ్యమైన విద్యుత్ తో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం క్రీడలు, క్రీడాకారుల పట్ల అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. నారాయణ విద్యాసంస్థల డీజీఎం జె. కొండలరావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 17 కళాశాలల నుండి దాదాపు 1000 మందికి పైగా క్రీడాకారులు నారాయణ ప్రీమియర్ లీగ్ లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారన్నారు. విద్యార్థులకు క్రీడలు శారీరక దృఢత్వాన్నే కాకుండా జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను తట్టుకునే మానసిక దృఢత్వాన్ని ఇస్తాయని చెప్పారు. తమ విద్యాసంస్థలు క్రీడలకు కూడా అత్యంత ప్రాధాన్యతనిస్తాయని, అందువల్లనే తమ విద్యార్డులు అత్యంత ఒత్తిడితో కూడిన వివిధ పోటీ పరీక్షలలో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నామని తెలియజేశారు. అనంతరం నిర్వహించిన విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. తర్వాత వివిధ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ట్రోఫీలు, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్, కోర్ డీన్ శ్రీనివాసరావు, డీన్స్ వేణుగోపాల్, చక్రవర్తి, సురేష్, స్కూల్ ఏజిఎం శ్రీనివాసులు, ప్రిన్సిపల్స్, ఏజీఎంలు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు దాదాపు ఐదువేలమందికి పైగా పాల్గొన్నారు.



# శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించండి

**- టీటీడీ చైర్మన్ ను కలిసిన గంగమ్మ గుడి పాలకవర్గ సభ్యులు**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి చెల్లెలు అయిన శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని తాతయ్య గుంట గంగమ్మ ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడును కలసి విన్నవించారు. శుక్రవారం టిటిడి పరిపాలన భవనంలోని చైర్మన్ చాంబర్ లో బి.ఆర్ నాయుడు ను గంగమ్మ ఆలయ



పాలకమండలి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. చైర్మన్ ను గంగమ్మ ఆలయ అర్చకులు ఆశీర్వదించి అమ్మవారి తీర్థప్రసాదాలతో పాటు చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు గంగమ్మ ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించేందుకు సానుకూలంగా స్పందించారు. గంగమ్మ ఆలయ అభివృద్ధికి టీటీడీ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి పాలకమండలి సభ్యులు చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో కృషి చేయాలని బి.ఆర్ నాయుడు సూచించారు. టీటీడీ చైర్మన్ ను కలిసిన వారిలో ఈ వో జయ కుమార్, అర్చకులు రామకృష్ణ శాస్త్రి, పాలక మండలి సభ్యులు చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం, రుద్ర కిషోర్, వరలక్ష్మి, శ్యామల, మధులత, విమల, గుణ, ఇనుకొండ లక్ష్మణ రావు, భాగ్య వల్లి లు ఉన్నారు.

# బీహార్‌లో ఎన్డీఏ విజయం... బీజేపీ శ్రేణులు సంబరాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** బీహార్ రాష్ట్ర ఎన్నికలలో ఎన్డీయే కూటమి పార్టీలు విజయ దుందుభి మోగించిన సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులతో కలిసి



విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ బీహార్ లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అతి భారీ స్థాయిలో విజయం సాధించిందని తెలిపారు. ఎన్డీయే కూటమికి అతి భారీ ఎత్తున 200 పైగా సీట్లతో విజయ దుందుభి మోగించడంతో పార్టీ ఆఫీసు దగ్గర టపాకాయలు కాల్చి, స్వీట్లు పంచుకుని మోదీ, మోదీ బీజేపీ జిందాబాద్, ఎన్డీయే కూటమి ఐక్యతా వర్ధిల్లాలి అని నినాదాలతో హోరెత్తించి, సంబరాలు నిర్వహించి, ఎన్డిఏ కూటమికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు పన్నిన ఎన్నికల సమయంలో ఉగ్రదాడులు జరిపి బిజెపి మీద నెపం వేద్దామనుకున్న ఉగ్ర మూకలు ఆటలు చెల్లకుండా బీహార్ ప్రజలు బీజేపీ వైపు నిలబడ్డందుకు బిజెపి తరుపున బీహార్ ప్రజలకు శ్రీకాళహస్తి అసెంబ్లీ తరుపున ధన్యవాదాలు కోలా ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పార్టీ సీనియర్ నేతలు చిలకా రంగయ్య, పిల్లారు బతినయ్య, గరికపాటి రమేష్ బాబు, సొట్ట సుకుమార్, ఇమ్మిడిశెట్టి మోహన్, మద్దు వాసు యాదవ్, లింగాబత్తిన గోపాల్, కన్నా వెంకటేశ్వర్లు, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, గోవర్ధన్, రవిచంద్ర, బొక్కిసం కిరణ్, గదిపాకుల యతీష్, మారీ, హరీష్, ధనుష్, కృష్ణా రెడ్డి, తులసి, నాని, చెంచురెడ్డి, అనిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాగరమాల రహదారుల నిర్మాణంలో అదనపు సౌకర్యాల కోసం రూ.8 కోట్ల మంజూరు

**- ఎంపీ గురుమూర్తి**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** చిల్లకూరు క్రాస్ రోడ్ నుంచి తుర్పుకనుపూర్ వరకు, అలాగే తుర్పుకనుపూర్ నుంచి పోర్ట్ సౌత్ గేట్ వరకు నిర్మిస్తున్న సాగర మాల రహదారుల నిర్మాణానికి అవసరమైన అదనపు రహదారి సదుపాయాల కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రహదారుల నిర్మాణం జరిగే ప్రాంతాల్లోని సమస్యలని స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యల పరిష్కారానికి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి కేంద్ర జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఆయనకి వివరించారు. ఎన్ హెచ్ - 516 డబ్ల్యూ పై ప్యాకేజ్ పరిధిలో 4-లైన్ల యాక్సెస్ కంట్రోల్డ్ హైవే నిర్మాణానికి గతంలో ఆమోదం లభించింది. ఇందులో భాగంగా జాతీ య రహదారి-16 వద్ద 1.050 కిమీ పొడవులో 6-లైన్ల ఫ్లైఓవర్, దానికి సంబంధించిన అప్రోచ్ రోడ్లు కూడా నిర్మాణంలో ఉన్నాయి. ఈ మొత్తం పనులను హైబ్రిడ్ అన్యుయిటీ మోడ్‌లో చేపడుతున్నారు. ఇదిలా ఉండగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో ఉత్పన్నమైన సమస్యల పరిష్కారం కోసం, పలు అదనపు సౌకర్యాల కల్పన కోసం కోసం రూ.98.07 కోట్లు కేటాయిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీ తెలిపారు. ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాను కోరిన అదనపు సదుపాయాలను వెంటనే పరిగణలోకి తీసుకుని ఆమోదం ఇచ్చినందుకు ఎంపీ కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు.

# విద్యుత్ సిఎండిని కలసిన ఎమ్మెల్యే పాశిం



**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలపై ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి శివశంకర్‌ను కలుసుకున్నారు. శుక్రవారం సిఎండి కార్యాలయంలో ఎంఎల్ఏ పాశిం మర్యాద పూర్వకంగా కలసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు గ్రామల్లో విద్యుత్ పంపిణీ సమస్యలను వివరించారు. లో ఓల్టేజ్ సమస్యతో ఇళ్లు, వ్యవసాయ క్షేత్రాలలో విద్యుత్ పరకరాలు కాలిపోతున్నట్లు వివరించారు. దీనిపై స్పందించిన సిఎండి విద్యుత్ సరఫరాలో వ్యత్యాసాలను తగ్గించి సరఫరాను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ప్రజాదర్బార్‌కు వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయం ఆవరణలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పరిధి లోని ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులను మున్సిపల్ డీఈ రమణ, హౌసింగ్ డీఈ శ్రీధర్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు స్వీకరించారు. ప్రజల అందించిన అర్జీలపై సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సహాయకులు కుమారస్వామి యాదవ్, తెదేపా నగర అధ్యక్షుడు నరేష్, నాయకులు సుబ్రి, గోపాలకృష్ణ, లీలావతి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారిని అభిషేక సేవలో దర్శించుకున్న మంత్రి నారాయణ, సింగపూర్ మంత్రి షణ్ముగం, మలేషియా ఎంపీ గణపతి రావు



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం శ్రీవారి అభిషేక సేవలో రాష్ట్ర మంత్రి నారాయణ, సింగపూర్ మంత్రి షణ్ముగం ,మలేషియా ఎంపీ గణపతి రావు లు వేరువేరుగా కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు .దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.

# కుప్పం ప్రాంత దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవతో నిధులు కేటాయింపు



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం ప్రాంత దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవతో నిధులు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం ప్రజలు రుణపడి ఉన్నారని ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు.కుప్పం మండలం,గుడ్లనాయనపల్లి గ్రామంలో జరిగిన ఆలయ కుంభాభిషేక మహోత్సవంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ శుక్రవారం పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక స్వామి, ప్రసన్న మారెమ్మ, నవగ్రహ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్ర అభివృద్ధికి, కుప్పం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, కుప్పం ముద్దుబిడ్డ నారా చంద్రబాబునాయుడు గారి కుటుంబం పై స్వామివారి కృప ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించామని చెప్పారు.కుప్పం ప్రాంత దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవతో నిధులు కేటాయించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మహత్యకు కారణమైన వ్యక్తి అరెస్టు



**యాదమరి, మేజర్‌న్యూస్:** ఓ వివాహిత ఆత్మహత్యకు కారణమైన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది.స్థానిక ఎస్సై కథనం మేరకు...పాచిగుంట గ్రామానికి చెందిన కీర్తన అనే వివాహిత గత సంవత్సరం డిసెంబర్ నెలలో గ్రామ శివారులో ఉన్న బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది.అయితే అదే గ్రామానికి చెందిన వసంత కుమార్ ఆమెను మానసికంగా వేదించడంతోనే ఆత్మహత్య చేసుకుందని ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేశారు.దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసారు.ఈ నేపథ్యంలో నిందితుడు ఓటేరుపల్లీ వద్ద ఉండగా పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు.

# వాహన యజమానులు సంఘ విద్రోహక వ్యక్తులకు మీ వాహనాన్ని ఇవ్వకండి

## - జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా జరిగే సంఘవిద్రోహక ఉగ్రవాద కార్యకలాపాలకి ముఖ్యంగా గుర్తుతెలియని వాహనాల్ని ఉపయోగిస్తున్నారు. ఈ సందర్భంలో వాహన యజమానులు వారి వాహనాలు దుర్వినియోగపడకుండా జాగ్రత్త వహించాలని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ హెచ్చరించారు. ముఖ్యంగా పాత కార్లు ఇతర వాహనాలు ఉగ్రవాద కార్యకలాపా లకు గురవుతుండటంపై అప్రమత్తమై జాగ్రత్త వహించవలసిందిగా వాహన యజమానులకు సూచించడమైనది. చాలామంది వాహన యజమానులు వాహనాలు అమ్మిన తర్వాత, వాటి పేర్లు మరల వారి పేరు నుంచి రిజిస్టర్ అయి ఉన్నాయా లేదా అనే విషయం గురించి అవగాహన లేకపోవడం యాజమాన్య బదలాయింపు జరిగినట్లు తెలుసుకోకపోవటము వలన సమస్యలు ఎదురవుతుండటంతో వాహన యజమానులు అందరినీ జాగ్రత్తగా ఉండమని కోరుతున్నాము.మీ వాహనాలు, మీరు అమ్మిన తరువాత కూడా మీ పేరున ఉంటే, వాటి ద్వారా సంఘవిద్రోహక చర్యలు ఉగ్రవాద కార్యకలాపాలకు వినియోగపడే అవకాశం ఉంది. రవాణా శాఖ రికార్డులలో యజమానిగా ఎవరి పేరు ఉంటే వారిపై బాధ్యత ఉంటుందని విషయాన్ని గమనించాలి. కావున,మీరు అమ్మిన వాహనాలన్నీ వెంటనే సంబంధిత వాహన రిజిస్ట్రేషన్ అధికారులతో సంప్రదించి, యజమాన్య బదిలీ అయ్యిందో లేదో నిర్ధారించుకోగలరు.బదిలీ చేయని వాహనాల పేరును తక్షణమే బదిలీ చేయించుకోండి.వాహన రిజిస్ట్రేషన్ బదిలీ చేయడంలో సాయం లేదా సమాచారం కావాలంటే, నివేదికకు సమీప ఆర్టీవో కార్యాలయాన్ని సంప్రదించండి.ఈ చర్యలు తీసుకోవడం వల్ల వాహన యజమానులు భవిష్యత్తులో ఆందోళన పడకుండా వారి వాహనాలు దుర్వినియోగపడకుండా ఆవశ్యకమైన భద్రత తీసుకొనవచ్చును. ప్రజలు మంచి సహకారంతో మరియు బాధ్యతాయుతంగా సరైన చర్యలతోనూ సమాజంలో జరగబోయే కొన్ని దుష్పరిణామాలకు అడ్డుకట్ట వేయవచ్చని , ఎక్కడైనా చిరకాలంగా పార్కింగ్ చేసిన వాహనాల సమాచారం తక్షణము అందించాలని రవాణా శాఖ వారు కోరడమైనది. సమాజంలో జరిగే నేర కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంలో ప్రతి పౌరుడు బాధ్యతగా సహకరించాలి.

# నేటి పిల్లలే రేపటి దేశ సంపద : ఎంఈఓ బాలాజీ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** నేటి చిన్నపిల్లలు రేపటి భావి భారత పౌరులు, దేశ సంపదని, చిన్నారులు బాగా ఇష్టపడి చదవాలని, క్రీడల్లో కూడా బాగా రాణించాలని ఎంఈఓ బాలాజీ పిలుపునిచ్చారు. ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బైరాగి పట్టెడ లోని డాక్టర్ డి రామానాయుడు మున్సిపల్ ప్రైమరీ స్కూల్ శుక్రవారం ఘ నంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి మండల విద్యాశాఖ అధికారి కే బాలాజీ హాజరై పండిత్ జవహర్లాల్ నెహ్రూ విద్య, అనారోగ్యం, దారిద్రం, వెనుకబడిన తనంతో సతమత మౌతున్న దేశాన్ని ముందుకు నడిపించారన్నారు. పిల్లలంటే ఆయనకు కవితమైన ఇష్టమని తెలియజేశారు. తహ సున్నిసా బేగం మాట్లాడుతూ చిన్న పిల్లల్లో కల్మషం కల్లాకపటం ఉండదని, అందరూ కలిసిమెలిసి చదువుకుంటూ, ఆడుకుంటూ ఆనందంగా ఉంటారని, చదువులో బాగా ఇష్టపడి చదివి మంచిగా రాణించాలన్నారు. బాలోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హేమాద్రి, ఉపాధ్యాయులు, పరందమయ్య, బండి మధుసూదన్ రెడ్డి, భవాని, జ్ఞానమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు : ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** గ్రంథాలయాలు.. ఆధునిక దేవాలయాలని, పిల్లలకు పుస్తక పఠనం పై ఆసక్తి పెంచాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. 58వ గ్రంథాలయ వారోత్సవాలను కుప్పం గ్రంథాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ హాజురయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యాబాం డాగారమైన గ్రంథాలయాలను విద్యార్థులు ఉపయోగించుకుని విజ్ఞానం పొందాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్యార్థులకు, ప్రజలకు అందుబాటులో ఆధునిక గ్రంథాలయం నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధం చేయడం జరిగిందన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని విద్యార్థులు క్రమం తప్పకుండా గ్రంథాలయాల్లో కొత్త సమయం గడపాలని ఆయన పేర్కొన్నారు.అనువైన స్థలంలో నూతన గ్రంథాలయ భవనం నిర్మించి. ప్రజలకు అందుబాటులో ఆదర్శ గ్రంథాలయం తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చెప్పారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వపు పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఎమ్మెల్సీ శ్రీకాంత్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ జిమ్ దాము, క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్,లయన్స్ క్లబ్ మహేష్,గుడిపల్లి మండల పార్టీ అధ్యక్షులు సుబ్బు (సుబ్రహ్మణ్యం), రెస్కో డైరెక్టర్ ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు.





# పురాతన ఇతిహాస వైభవాన్ని చాటిన గీతం విద్యార్థులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం భవాని నగర్‌లోని గీతం స్కూల్లో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలలో త్రేతా, ద్వాపర, కలియుగాలకు చెందిన పురాతన ఇతిహాస ఘట్టాలతో చిన్నారులు ప్రదర్శన చేసి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు రాముడు, శ్రీకృష్ణుడు, పరశురాముడు, రుక్మిణీ, రాధ, ఘటోత్కచుడు. భీముడు, అర్జునుడు. రావణుడు, విభీషణుడు, సరస్వతి, గంగా, సీత, చిత్రాంగద వేష ధారణలతో అబ్రపరిచారు. పాఠశాల కరస్పాండెంట్ డా. తమ్మినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో పురాతన ఘట్టాలకు చెందిన వేషధారణలు విద్యార్థులలో మార్పులు తీసుకొస్తాయన్నారు. పాఠశాల పిన్సిపల్ కిన్నెర శ్రీదేవి మాట్లాడుతూ నేటి నేలపూరితమైన పోకడలకు మన పురణాలలో పాత్రలను, వాటి ఔన్నత్యాన్ని తెలపడంవల్ల మంచి ప్రవర్తన పొందగలరన్నారు. పాఠశాల చైర్ పర్సన్ పాలడుగు విజయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రదర్శలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఇస్కాన్ ప్రతినిధులు బహుమతులను అందజేశారు.




# కృష్ణతేజ ఫార్మసీ కళాశాలలో ఓరియంటేషన్

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫార్మసీ రంగం విద్యార్థులు పూర్తి నైపుణలతో పాటు క్రమశిక్షణ, మానవత విలువలతో ముందుకు సాగాలని చదలవాడ రమణమ్మ ఇంజనీరింగ్ కళాశాల ట్రస్ట్ మెంబర్ వరుణ్ సాయి పిలుపునిచ్చారు. రేణిగుంట రోడ్డులోని కృష్ణా తేజ ఫార్మసీ కళాశాలలో బి.ఫార్మ్, ఫార్మ్.డి ప్రథమ సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చదలవాడ రమణమ్మ ఇంజినీరింగ్ కళాశాల ట్రస్ట్ సభ్యులు వరుణ్ సాయి హాజరు కాగా ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ జయశంకర్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ భాస్కర్ పటేల్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రమేష్ రెడ్డి,అన్ని విభాగాల హెచ్ఓడిలు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుస్తీ పోటీల్లో ఎస్వీడబ్ల్యు విద్యార్థినుల ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఈ నెల 3 నుంచి 6 తేదీ వరకు విజయవాడ వేదికగా 69వ ఎస్ జీఎఫ్ అంతర్ జిల్లాల కుస్తీ ఛాంపియన్ షిప్ -2025 అండర్ 17 బాల, బాలికల విభాగంలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులు హేమనిధి, వై.స్వాతి లక్ష్మి, ఎన్.పూజత అత్యుత్తమ ప్రతిభతో గోల్డ్ మెడల్, ఎం.ఆర్షిత వర్షిణి కాంస్య పథకాలు కైవసం చేసుకున్నారు. కుస్తీ పోటీల్లో ప్రతిభతో పథకాలు సాధించిన విద్యార్థి నులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భువనేశ్వరి అభినందించారు. భారతీయ సాంప్రదాయ ప్రాచీన క్రీడలలో గొప్ప చరిత్ర కలిగిన కుస్తీకి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. పథకాలు సాధించడం కళాశాలకు ఎంతో గర్వకారణం అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహించి శిక్షణను అందించిన ఫిజికల్ డైరెక్టర్ సాయి సుమతీని అభినందించారు.

# ఘనంగా గ్రంధాలయ వారోత్సవాలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** అన్నమయ్య సర్కిలోని గ్రేడ్- 1 గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ దినోత్సవాలును గ్రంథాలయాధికారి జె.శివ ప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ డా.రాసాని వెంకటరమణయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ జెండా ఎగురవేశారు. బాలల దినోత్సవం సందర్భంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రు చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. మరో అతిథిగా ఎంఈఓ కె.బాలాజీ పాల్గొన్నారు. రాసాని వెంకటరమణయ్య మాట్లాడుతూ సర్వ విజ్ఞానం పుస్తకంలోనే దాగి వుందన్నారు. తల్లి, తండ్రిలా గురువులా పుస్తకం మన ఎదుగుదలకు తోడ్పడుతుందని చెప్పారు.విద్యార్థి దశనుంచే గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం అలవరచుకోవాలని, తద్వారా మేథస్సును పెంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరినాయుడు, నడ్డి నారాయణ, సోము ఉమాపతి, ప్రముఖ గాయకుడు జనార్ధన్, ప్రిన్సిపల్ క్రిష్ణా రెడ్డి చైతన్య హైస్కూల్ విద్యార్థిని విధ్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది గోవిందరాజులు, రమణమ్మ గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# షూటింగ్‌బాల్ విశ్వం విద్యార్థి ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జాతీయస్థాయి షూటింగ్ బాల్ ఛాంపియన్షిప్ 2025లో జీవకోనలోని విశ్వం హై స్కూల్ విద్యార్థి జి.దివ్యతేజ అత్యుత్తమ ప్రతిభ చాటుకున్నాడు. ఉత్తరప్రదేశ్లో జరిగిన ఈ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచి రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారని ఆ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.విశ్వనాథ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయిలో పాల్గొని జాతీయస్థాయిలో రాణించడం పాఠశాలకు గర్వకారణమని తెలిపారు. విశ్వం స్కూల్ విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసం పట్ల తీసుకుంటున్న కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. విశ్వంలో విద్యార్థులు అకడమిక్‌గా మాత్రమే కాకుండా ు క్రీడలు, నాయకత్వ నైపుణ్యాలు, శారీరక దృఢత, విలువల విద్య వంటి వివిధ రంగాల్లో సమతుల అభివృద్ధి సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థికి ప్రశంస పత్రం అందజేసి అభినందించారు. భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రజా దర్బార్ ధ్యేయం

## - రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ



**తిరుపతి, మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజాదర్బార్ యొక్క లక్ష్యం అని రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తెలిపారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే స్వగృహం వద్ద సుగుణమ్మ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుపతి నియోజకవర్గంలోని పలు డివిజన్లకు చెందిన ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో సుగుణమ్మకు అందజేశారు. మొత్తం 83 అర్జీలు వచ్చాయని, ఇంటి స్థలాలకోసం, పెన్షన్ ల కోసం, డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం, డ్రైనేజ్ కాలువల నిర్మాణం కోసం, స్మశానం కోసం అర్జీలు వచ్చాయిని తెలిపారు. అనంతరం మీడియాతో సుగుణమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని, తము కూడా ప్రతివారం తమ స్వగృహం వద్ద నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు ప్రజలు విశేష సంఖ్యలో పాల్గొని సమస్యలను విన్నవిస్తున్నారని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు పురమాయించి వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో కూటమి ప్రభుత్వంలో తిరుపతి నియోజకవర్గ అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, మధు, టిడిపి నగర్ అధ్యక్షులు వట్టికుంట చిన్నబాబు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు, టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ, టిడిపి తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి చెంబకూరు రాజయ్య, టిడిపి బీసీ నేత బీజే. కృష్ణ యాదవ్, విశ్వనాథ్ యాదవ్, ఎం ఆర్ పల్లి రామచంద్రారెడ్డి, సూర్యకుమారి, హేమావతి, రేవతి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో ముందుకు సాగాలి

– రామకృష్ణ ఆశ్రమ కార్యదర్శి సుకృతానంద స్వామీజీ



రామచంద్రపురం, మేజర్ న్యూస్: విద్యార్థులు పట్టుదల కృషితో ముందుకు సాగితే విజయాలు వరుస్తాయ నీ రామకృష్ణ ఆశ్రమ కార్యదర్శి అన్నారు శుక్రవారం వెంకటరమపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో బీఫార్మసీ ఫార్మా డి విద్యార్థుల ఓరియెంటేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ఫార్మసీ రంగానికి ప్రపంచంలోనే ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు ఔషధాలు తయారీలో నూతన వరుడు సృష్టించాలని విద్యార్థులకు సూచించారు ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్త కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబు పరిపాలన డైరెక్టర్ లక్ష్మయ్య వైస్ ప్రిన్సిపల్ ప్రసన్నరాజు రామచంద్రపురం మండల ఎస్సై భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు




నగరి, మేజర్ న్యూస్: స్థానిక నగరి నారాయణ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘణంగా నిర్వహించారు, విద్యార్థులందరూ నెహ్రూ వేషధారణతో అలరించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల వేషధారణతో అలరించడం అందరినీ ఆకట్టు కొంది. విద్యార్థులకు వివిధ రకాల ఆట పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు ఏ.ఓ.యం. డా? ఎ. శ్రీనివాసులు బహుమతులను అందచేసి. ప్రతి విద్యార్థి కూడా నెహ్రూ స్థాయికి ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. కిరణ్, ప్రిన్సిపల్ కార్తిక్, ఉపాధ్యాయ బృందం. పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

– చాచా నెహ్రూ ఆశయాలతో 'బాలల దినోత్సవం' స్ఫూర్తిమంతం



బియన్ కండ్రిగ, మేజర్ న్యూస్: తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని విద్యాస్ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో మొట్టమొదటి భారత దేశ ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను కరెస్పాండంట్ విద్యాప్రకాష్ రెడ్డి అధ్యక్షతన ప్రిన్సిపాల్ మేరీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మేరీ మాట్లాడుతూ బాలల దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని,పిల్లలు మన దేశ భవిష్యత్ నిర్మాణానికి మూలస్తంభాలని.వారి ప్రతిభను ఊహాశక్తిని వెలికితీసేందుకు,సామూహిక కార్యక్రమాల ద్వారా వాళ్లలో నేతృత్వ లక్షణాలను, పోటీతత్వాన్ని స్థిరపరిచేందుకు ఇలా ప్రత్యేకమైన వేడుకలు నిర్వహిస్తున్నాం అని పేర్కొన్నారు. ఈ బాలల దినోత్సవంలో విద్యార్థులు చిన్నపాటి పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు,కళల్లో తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని పొందారని తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకి మెడల్స్,సర్టిఫికేట్స్ ను కరెస్పాండెంట్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.

## పరమహంస యోగానంద విద్యాలయంలో బాలల దినోత్సవం

శాంతిపురం, మేజర్ న్యూస్: స్థానిక మండల పరిధిలోని శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయం లో అంగరంగ వైభవంగా బాలల దినోత్సవంలి నిర్వహించ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఎంతో వైభవంగా నృత్య ప్రదర్శనలు, మిమిక్రి వివిధ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను ఆనందపరిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యాలయ ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ మాట్లాడుతూ మన భారతదేశానికి మొదటి ప్రధాని శ్రీ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారి జన్మదినాన్ని ఎందుకు బాలల దినోత్సవం గా జరుపుకుంటామో విద్యార్థులకు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



పెనుమూరు, మేజర్‌న్యూస్: భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలో బాలల దినోత్సవాలు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఉగ్రాణం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం పురస్కరించుకుని చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువు అంటే కేవలం పుస్తకాలు చదవడమే కాదని, ఆటలు, పాటలు, చిత్రలేఖనం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు కూడా విద్యలో భాగమేనని అన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్‌కు దూరంగా ఉండి పుస్తకానికి దగ్గర అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



గుడిపల్లి, మేజర్‌న్యూస్: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14 వ తేదీ నుండి 20వ వరకు జరుగుతాయని మండల లైబ్రేరియన్ తెలిపారు. అందులో భాగంగా శాఖా గ్రంథాలయం, గుడుపల్లిలో మొదటి రోజు గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవమును శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ మండల అధ్యక్షుడు సుబ్రమణ్యం, సర్పంచ్ చంద్రయాన్ పాల్గొని నెహ్రూ ఫోటోను పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్, గ్రంథాలయాధికారి, పాఠకులు, విద్యార్థులు, తదితరులు పాల్గోని జయప్రదం చేశారు.

## నేటి పిల్లలే రేపటి నవ భారత నిర్మాతలు : ద్రావిడ వర్సిటీ వైస్ ఛాన్సలర్




కుప్పం,మేజర్ న్యూస్: నేటి పిల్లలే రేపటి నవభారత నిర్మాతలు వారి బంగారు భవిష్యత్తు కోసం మనమంతా కలిసి పనిచేద్దాం..బాలల శ్రేయస్సే లక్ష్యంగా మన రాష్ట్రాన్ని భారత దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుదాం అని ద్రావిడ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం. దొరస్వామి అన్నారు.శుక్రవారం స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో భారతదేశ తొలి ప్రధానమంత్రి, భారతరత్న పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం.దొరస్వామి, ఎస్వి గ్రూప్స్ ఛైర్మన్ బి.ఎం దయానిధి, డైరెక్టర్ లోహిత కృష్ణ లు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకుని చిన్నారులం దరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ మొదటి ప్రధానమంత్రి, ఆధునిక భారతదేశ నిర్మాత చాచా నెహ్రూ అని ప్రేమగా పిలువబడే పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపుకోవడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ప్రతి పిల్లవాడి జ్ఞానం మాత్రమే కాకుండా, శ్రద్ధ, విలువలు, కలలను అనుసరించడానికి ప్రోత్సాహం కూడా లభించేలా ప్రతి తల్లిదండ్రులు చూడాలని అన్నారు. చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ పోటీలు నిర్వహించడంలో ముందంజలో ఉందన్నారు. పిల్లల హక్కులు, నాణ్యమైన విద్యను పొందడం, అందరికీ సమానత్వం వంటి ముఖ్యమైన అంశాలను హైలైట్ చేయడానికి ఈ రోజు ఉపయోగపడుతుంది, వారి నేపథ్యంతో సంబంధం లేకుండా..మీ బాల్యాన్ని ఆస్వాదించడమే కాకుండా, ఇంట్లో పనిని పంచుకోవడం, తల్లిదండ్రులకు సహాయం చేయడం, ఉపాధ్యాయులను గౌరవించడం, చదువును ఇష్టపడి చదవడం అలవర్చుకోవాలన్నారు. విద్యార్థి దశ నుంచి అందరితో స్నేహభావంతో మెలగాలని, బలమైన దేశ ఉజ్వల భవిష్యత్తు నేటి బాలలపైనే ఉందన్నారు. కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చేసినందుకు పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాణిజ్య పన్నుల శాఖ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ కు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అభినందనలు



తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్: తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో వాణిజ్య పన్నుల శాఖ శ్రీకాళహస్తి డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ రేణుకాకు డిప్యూటీ కమిషనర్ మురళీ కృష్ణకి,లక్ష్మీదేవికి చాంబర్ ఆఫ్ కామర్స్ నేతలు శుక్రవారం అభినందనలు తెలియ జేశారు. శ్రీకాళహస్తి డివిజన్ వాణిజ్య పన్నుల నూతన కార్యాలయం ఏర్పాటైన సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కె.వి చౌదరి ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా కెవి.చౌదరి మాట్లాడుతూ శ్రీకాళహస్తి డివిజన్లో వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం ఏర్పాటు చేయడం వ్యాపారస్తులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆనంద వ్యక్తం చేశారు.శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలో ఉండే వ్యాపారులకు ఏవైనా సమస్యలు ఉంటే..డివిజన్ కార్యాలయానికి వెళ్లి పరిష్కరించుకోవచ్చని తెలిపారు. తిరుపతి జిల్లా ఏర్పడిన తర్వాత శ్రీకాళహస్తి డివిజన్లో వాణిజ్య పన్నుల శాఖ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం రావడం ఎంతో శుభ పరిణామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ రఘురామిరెడ్డి, తిరుపతి టింబర్ డిపో అసోసియేషన్ అధ్యక్షుడు జే.వి.కృష్ణయ్య,తిరుపతి స్టీల్ అండ్ సిమెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హేమచంద్ర రెడ్డి,తిరుపతి జిల్లా ఎఫ్ఎంసీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేంద్రబాబు,సెక్రటరీ మధుసూదన్ రావు, శ్రీకాళహస్తి క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ స్వరూప్, కాళహస్తి మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మధు, రేణిగుంట ఛాంబర్ ఆఫ్ కామర్స్ రాజేంద్రన్,పాండ్యన్, కాళహస్తి ఎఫ్ఎంసీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కుప్పం నారాయణ పాఠశాలలో ప్రీమియర్ లీగ్

కుప్పం, మేజర్‌న్యూస్: పట్టణంలోని పై బాటలో ఉన్న నారాయణ పాఠశాల నందు శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల నందు ప్రీమియర్ లీగ్ ను నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.బాలల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు



సాంప్రదాయ దుస్తులతో ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచారు.ఈ కార్యక్రమానికి నారాయణ పాఠశాల డీజీఎం కొండలరావు, ఏజీఎం అవధానం రవీంద్ర పణి కుమార్, హై స్కూల్ కోఆర్డినేటర్ మునిరెడ్డి, ఇ- కిడ్స్ కోఆర్డినేటర్ రేవతి, అకాడమిక్ డీన్ ప్రదీప్, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ కార్తిక, ఏ.ఓ నరేష్, కాలేజీ ఏజీఎం బాలకృష్ణ, పి ఎ టి లు విజయ్, మురళి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని విద్యార్థులు మహనీయులు అడుగుజాడలలో నడిచి ఊరికి,దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఆటల పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థినీ,విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపిలో పనిచేసే వారికే నామినేటెడ్ పదవులు

– రాష్ట్ర డైరెక్టర్లకు జెబి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మానం...



తిరుపతి, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసే వారికి వాటంతట అవే నామినేటెడ్ పదవులు వరిస్తాయని టీడీపీ రాష్ట్ర సీనియర్ నేత జెబి శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన తోట వాసుదేవ రాయల్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన ఎస్వీఎం శ్రీధర్ లను శుక్రవారం జెబీ శ్రీనివాస్ కార్యాలయంలో జెబీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జెబి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరు అని, పార్టీలో కష్టపడి పని చేసే వారికి పార్టీ పదవులతో పాటు నామినేటెడ్ పదవులలో తగిన ప్రాధాన్యత కల్పిస్తారని చెప్పారు. రాబోయే రోజుల్లో వారిద్దరూ మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆయన ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో టిడిపి నేతలు రాజేష్, రఘురాం, జగదీష్, కాలేషా జెబీ శ్రీనివాస్ యువత నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్దేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

వెదురుకుప్పం, మేజర్‌న్యూస్: మండలంలోని బ్రాహ్మణపల్లి సమీపంలో వెలసి ఉన్న శ్రీ సిద్దేశ్వర గుహ దేవాలయంలో ప్రతాప్ స్వామీజీ చే శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. వెదురు కుప్పం మండలం మొండి వెంగనపల్లి పంచాయతీ మరియు బ్రాహ్మణపల్లి పంచాయతీ కమ్మ కండ్రిగ గ్రామ సమీపంలో వెలసియుండు శ్రీ స్వయంభు సిద్దేశ్వర స్వామి గుహ దేవాలయాన్ని ప్రతాప్ స్వామీజీ సందర్శించారు. భక్తుల సమక్షంలో సిద్దేశ్వర స్వామి శివలింగానికి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రతాప్ స్వామీజీ మాట్లాడుతూ పురాతన చరిత్రను, అపర ఆధ్యాత్మిక శక్తిని కలిగిన శ్రీ స్వయంభు, సిద్దేశ్వర గుహలయం చిత్తూరు జిల్లాలో అత్యంత ప్రాముఖ్యమైన శివ స్థలాల్లో ఒకటిగా భావించబడుతుందన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి భక్తులకు కోరిన కోర్కెలు తీర్చే శ్రద్ధ-భక్తి-తపస్సుకు నిలయమైన శివ స్థలంగా ఈ ప్రదేశం నిలిచిందన్నారు. సిద్దేశ్వర స్వామి అనుగ్రహం అపారమైందన్నారు.



అనంతరం అభిషేక పూజా కార్యక్రమంలో శివతాండవం స్తోత్రం, రుద్రాధ్యాయం పారాయణంతో గుహ అంతటా దివ్యనాదం, శివ జ్యోతి విరా జిల్లింది. భక్తులకు ఆలయ ధర్మకర్త బట్టే చాణిక్య ప్రతాప్ అన్న ప్రసాద కార్యక్రమాలను నిర్వహించారు కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



## ఘనంగా బాలల దినోత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం బ్లూమింగ్ బడ్స్ ప్రీస్కూల్ లో చిల్డ్రన్స్ డే కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా ఆనందభరితంగా నిర్వహించారు. చిన్నారులు కోసం ప్రత్యేకంగా అలంకరించిన ప్రాంగణంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు నిర్వహించడంతో పాఠశాల మొత్తం సందడిగా మారింది. ఈ కార్యక్రమానికి ఏసిటిఓ రాఘవులు ముఖ్య అతిథిగా విచ్చేసి పిల్లలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు ఆనందంలో భాగస్వాములై వారితో కలిసి కేక్ కట్ చేసి, వారిని అభినందించారు. చైర్మన్ మనోహర్, ప్రిన్సిపల్, పాఠశాల ఇన్‌చార్జ్ గాయత్రీ, అధ్యాపకులు కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించి చిన్నారులకు సంతోషకరమైన అనుభూతిని కలిగించారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నెహ్రూ జయంతి ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా నెహ్రూ పంచవర్ష ప్రణాళికలు, పంచశీల సూత్రాలతో అభివృద్ధి పరంగా అనేక సేవలు అందించారని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇందిరా, తేజోవతి, ఫహీమున్నిసా, నాగరాజు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో అదినా శ్రీ గణేష్ స్వామి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు తమిళనాడు రాష్ట్రం తిరుమంగళం చిదంబరేశ్వర ఆలయం ఆదినా శ్రీ గణేష్ స్వామి వారు తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లు దర్శనార్థం విచ్చేశారు. గణేష్ స్వామిని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్ల శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబిలి స్వామి, జీవ, స్వామివారి శిష్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** 2026 సంవత్సరానికిగాను ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని వెదురుకుప్పం తహసిల్దారు బాబు అన్నారు. శుక్రవారం తహసిల్దారు కార్యాలయంలో బిఎల్వోలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో తహసిల్దార్ మాట్లాడుతూ 2022 సంవత్సరంలోని ఓటరు జాబితాకు 2025 ఓటరు జాబితాలోని పేర్లను సరిచూసుకోవాలన్నారు. బిఎల్వోలు ఇంటింటికి వెళ్లి 2026 కు సంబంధించిన ఓటర్ జాబితాను సిద్ధం చేయాలన్నారు. అర్హత కలిగిన ఓటర్లను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఆర్ ఐ లావణ్య, వీఆర్వోలు, బిఎల్ఓ సూపర్వైజర్లు, బిఎల్ఓ లు పాల్గొన్నారు

## ఘనంగా బాలల దినోత్సవం



**యాదమరి, మేజర్‌న్యూస్:** నవంబర్14తేదిన బాలల దినోత్సవం మండలంలోని వివిధ పాఠశాలలో ఘనం నిర్వహించారు. ప్రభుత్వం ఈ రోజు జరగ వలసిన ఎస్.ఎ.1పరీక్ష కూడ వాయిదా వేసింది.పిల్లలు ఈరోజున ఆట,పాటలు,సాంస్కృత క కార్యక్రమాలు తో ఉల్లాసంగా ఉన్నట్లు ఉపాధ్యాయ సంఘ నాయకులు కనకాచారి,వై.మాధు సూధన్,భాస్కర్ రెడ్డి తదితరులు తెలియజేసినారు.మండలంలో కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్,కొట్టాల, డి.కె.చెరువు,వరిగపల్లె ప్రాథమిక పాఠశాల,కోడిగుట్ట,పెరుమాళ్ళపెంట,ఎరకూరగొల్లపల్లె,కొత్తపల్లె ,పాత పాళ్యం,వరిగపల్లె,పుల్లయ్యగారి పల్లె పాఠశాలలో స్వీట్స్,పంచి,బహుమతులు ఇచ్చినట్లు తెలిపినారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.పి.లలిత,వై.యూసప్ జె.హిమబిందు,సి.రమేష్,షకీల్ అహ్మద్,సురేష్ రెడ్డి,ఆనంద పిళ్లై,విశ్వనాథ్,మోహన్ కుమార్,రంగానాథం,ఆషా, రేఖారాణి,సుగుణ,అఖిలాండేశ్వరి, విద్యార్థులు పాల్గోన్నారు.

## కుప్పం నియోజకవర్గం ఐటీడీపీ అధ్యక్షుడుగా కె.రామమూర్తి



**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ కుప్పం ఐటీడీపీ అధ్యక్షుడుగా చిన్నగొల్లపల్లి చెందిన కె.రామమూర్తి స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్, మునిరత్నం, ఉడా చైర్మన్ డా. సురేష్ బాబు ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. తనపై నమ్మకంతో కుప్పం ఐటీడీపీ అధ్యక్షుడుగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, విద్యశాఖ మంత్రి లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పం సమన్వయ కమిటి కన్వీనర్ ఆర్.చంద్ర శేఖర్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, గుడుపల్లి మండల పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్యం, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ టి. ఎం.బాబు నాయుడు , క్లస్టర్ ఇంచార్జ్ లు బేటప్పనాయుడు బాలాజీ మాజీ అధ్యక్షులు హేమంబర్ గౌడు, మాజీ ఐటీడీపీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, కడ అడ్వైసర్ కమిటీ టి.వెంకటేష్ వినోద్, శరవణ , రవికుమార్ పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

– రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు తెలిపారు.శుక్రవారం ఉదయం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం పక్కన ఉన్న జిల్లా గ్రంథాలయ సంస్థ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చిత్తూరు ఆర్డీవో పాల్గొన్నారు.జాతీయ బాలల దినోత్సవం, గ్రంథాల వారోత్సవాలు సందర్భంగా, కీర్తిశేషులు ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా రెవెన్యూ అధికారి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు, చిన్నపిల్లలకు ఉపయోగపడే విధంగా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని అందరూ గ్రంథాలయలను సందర్శించి పుస్తకాలను చదువుకోవాలన్నారు. నేను ఈ స్థాయికి రావడానికి గ్రంథాలయాలు నాకు ఎంతగానో ఉపయోగపడ్డాయని వారానికి మూడు రోజులు గ్రంథాలయాలకు వెళ్ళి అర్ధ రోజు అక్కడే ఉండి పుస్తకాలను చదువుకునే వాడినని తెలిపారు. నవంబర్ 14 నుండి 20 తేది వరకు దేశ వ్యాప్తంగా గ్రంథాలయ వారోత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 70 శాఖ గ్రంథాలయాల్లో ఈ సంవత్సరం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ను ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎస్ ఎస్ శర్మ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని బ్రాంచ్ లైబ్రరీలలో వివిధ పోటీ పరీక్షల కొరకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని తెలిపారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవం సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శాఖ గ్రంథాలయంలో విద్యార్థిని విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం నుండి రెవెన్యూ డివిజనల్ అధికారి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. సంబంధిత అధికారులు, విద్యార్థినీ విద్యార్థులతో కలిసి గాంధీ విగ్రహం కూడలి వరకు ర్యాలీ కొనసాగింది.ఈ కార్యక్రమంలో యం.వి. శ్రీధర్ రెడ్డి, అధ్యక్షులు, లయన్స్ క్లబ్ చిత్తూరు, సంబంధిత అధికారులు విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవం వేడుకలను ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులు కెజె వేములు, మల్లికార్జునరావు మోడల్ ప్రైమరీ పాఠశాల, పల్లి పాలెంలో జరిగిన బాలల దినోత్సవానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలతో అలరించారు. ప్రధానోపా ధ్యాయులు గౌరీ, ఉపాధ్యాయులు సుధాకర్, భువనేశ్వరి, శారద, ఎస్ఎంసి చైర్మన్ రాసుద్దీన్ పాల్గొన్నారు.

## 32 వ వార్డులో అభివృద్ధి పనులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆదేశాలు మేరకు పట్టణం మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు 32 వ వార్డులో కాలవలు, రోడ్లు నిర్మాణానికి ఏరియల్ సర్వే నిర్వహించినారు, సర్వేలో మునిసిపల్ ఇంజనీరింగ్ అధికా రులు, టీడీపీ మాజీ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ పోలూరు శ్రీనివాసులు రెడ్డి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ పాలపర్తి యశ్వంత్, షేక్ షాబుద్దీన్, ముని రాజా యాదవ్ పాల్గొన్నారు.

## వాణిజ్య పన్నులు శాఖ డిసీటీఓలు బాధ్యతలు స్వీకరణ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పానగల్లు రోడ్డు వద్ద గోకులం గ్రాండ్ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాణిజ్య పన్నుల శాఖ జి. ఎస్.టి కార్యాలయంలో శుక్రవారం ఆ శాఖ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్లుగా గునిశెట్టి మురళీకృష్ణ, శ్రీ లక్ష్మీదేవి లు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రేణిగుంట, తిరుపతి, శ్రీకాళహస్తి కి చెందిన డిస్టిక్ చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు వీరిని ఘనంగా సత్కరించారు. రేణిగుంటకు చెందిన మురళీకృష్ణ తొలి ప్రయత్నంలో గ్రూప్ 2 లో అర్హత సాధించి, వాణిజ్య పనుల శాఖలో ఏసిటీవోగా ఉద్యోగం సాధించి వాణిజ్య పన్నులు శాఖలో కర్నూల్ అనంతపురం ప్రాంతాలలో పనిచేశారు. అక్కడినుంచి పదోన్నతి పొంది డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్‌గా శ్రీకాళహస్తి సర్కిల్ లో బాధ్యతలు చేపట్టారు.

## 19న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోజాబ్ మేళా

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏపీ ఎస్ ఎస్ డిసి ఆధ్వర్యంలో నవంబర్ నెల 19 వ తేదిన బుధవారం కార్వేటినగరం లోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహించబడును అని ప్రిన్సిపాల్ డా.యస్.విజయులు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళా లో 11 కంపెనీలవారు పాల్గొంటున్నారు అని తెలియజేశారు. కనీస విద్యార్హత –ఇంటర్, మరియు డిగ్రీ పాస్ /ఫె ఇ ల్ .18 "సం – నుండి 35 "సం వయస్సు మధ్య కలిగిన స్త్రీ మరియు పురుష అభ్యర్థులు హాజరు కావచ్చునని తెలిపారు. ఈ జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్విని యోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలు కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్ అబ్దుల్ 8142509017 ను సంప్రదించాలని కోరారు.

## నేషనల్ పబ్లిక్ స్కూల్లో చిల్డ్రన్స్ డే



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని గంగవరం మండలంలో ఉన్న నేషనల్ పబ్లిక్ స్కూల్ చిల్డ్రన్స్ డే కార్యక్రమాన్ని చైర్మన్ సుకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో మొట్టమొదటి సారిగా నేషనల్ పబ్లిక్ స్కూల్ ను నియమించబడినది. పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలకు ఆటలు పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు చైర్మన్ సుకుమార్ చేతులమీదుగా ప్రశంస పత్రాలు బహుమతులు అందించబడినది. ప్రతి సంవత్సరం కూడా ఇలా క్రీడా పోటీలో నిర్వహించబడును. తమ పాఠశాలలో డిజిటల్ క్లాసులు నిర్వహించబడును. పిల్లలకు ప్రత్యేకంగా క్లాసులు తీసుకోబడును. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ప్రమోద్, అకాడమిక్ అడ్వైజర్ కిషోర్,చంద్రమోహన్ తోపాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## భావి తరాలు బాలలదే

– విజయం విద్యాసంస్థల డైరెక్టర్ శైలజా మూర్తి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** భావి తరాలు భవిష్యత్తు విద్యార్థుల పై ఆధారపడి ఉంటుందని విజయం విద్యాసంస్థల డైరెక్టర్ శైలజా మూర్తి తెలిపారు. గురువారం నగరం లోని విజయం సి. బీ ఎస్ సి పాఠశాల నందు బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయం విద్యాసంస్థల డైరెక్టర్ శైలజా మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భావితరాల భవిష్యత్ విద్యార్థుల దేనని, ఉన్నత ఆశయాలతో లక్ష్యాలను అధిగమించి దేశ ఆర్థిక అభివృద్ధికి పునాది వేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు : డీఎస్పీ



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి నడుపుతున్న ప్రైవేటు ట్రావెల్స్‌పై నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు కొరడా ఝులిపించారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల యాజమా న్యాల వారు నిబంధనలు పాటించకుండ ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఊపేక్షించేది ఉండదని డీఎస్పీ చెంచుబాబు హెచ్చరికలు చేశారు. పట్టణంలోని అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో ఆయన శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ క్రమంలోనే నాయుడుపేట జాతీయ రహదారి కూడలి వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు నిలిపి ముమ్మరంగా తనిఖీలు చేపట్టామన్నారు. తిరుపతి నుంచి విజయవాడకు వెళుతున్న ఇంటర్ సిటీ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో డ్రైవర్‌కు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించగా మద్యం సేవించి ఉన్నట్లు గుర్తించామన్నారు. దీంతో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా మరో డ్రైవర్‌చే ప్రయాణికులను పంపినట్లు తెలిపారు. తిరుపతి వైపు వెళ్లే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను గురువారం అర్ధరాత్రి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించామన్నారు. అదేవిధంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులకు సంబంధించి రికార్డులు, అత్యవసర ద్వారాలు పనిచేస్తున్నా యా లేదా తదితర వాటిని సైతం క్షుణ్ణంగా పరిశీలన చేస్తున్నామన్నారు. వాహనాలు నడిపేటప్పుడు వ్యక్తిగత భద్రత నియమాలు తప్పకుండా పాటించాలన్నారు. లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.డీఎస్పీ వెంట అర్బన్ సీఐ బాబి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నృత్యంతో కళా సంస్కృతి ఆవిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ప్రపంచంలోని అనేక రకాల నృత్యాభినయాలతో చక్కటి అభినయాన్ని విద్యార్థులు ప్రదర్శిస్తూ సాంప్రదాయ నృత్యంతో కళా సంస్కృతిని ఆవిష్కరించారు. పద్మావతి మహిళా వర్సిటీ ఆధ్వర్యంలో నృత్య వాహిని అంతర్జాతీయ సాంస్కృతిక మార్పిడి నృత్య మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రెండవ రోజు థాయ్ డ్రామాటిక్ ఆర్ట్స్, చియాంగ్ మై రాజభాట్ యూనివర్సిటీ థాయ్‌లాండ్‌కి చెందిన ట్రెడిషనల్ ఆర్ట్ ఫార్మ్ ఖోన్ డాన్స్, డా.విపడా పెచ్చాట్ వర్కుషాపులో డాన్స్ గురించి వివరించి ఆమె బృందం ప్రదర్శించారు. మధ్యాహ్నం గర్బా నృత్యం గుజరాత్ ప్రజా నృత్యంపై వర్క్‌షాప్ జరిగింది. దీన్ని మహారాష్ట్రలోని లే అండ్ నృత్యాంగణ స్కూల్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్‌కి చెందిన మి.శుభమ్ బిర్కురే బృందం నిర్వహించారు. కళాకారులు అందరు ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్‌లో నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు. చివరగా ఇంటర్‌కల్చరల్ డాన్స్ డైలాగ్ అనే ప్యానెల్ చర్చ చేపట్టారు.








# వేద విద్యార్థులకు వస్త్రాలు పంపిణీ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని ధర్మగిరిలో ఉన్న వేదవిజ్ఞానం పీఠం లో వేదవిద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి శుక్రవారం వస్త్రాలను పంపిణీ చేశారు. సంవత్సరానికోసారి వేద పాఠశాలలోని విద్యార్థులకు టీటీడీ వస్త్రాలు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా 4 పంచెలు, ఒక దుప్పటి చొప్పున 380 మంది విద్యార్థులకు అదనపు ఈవో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, వేదవిజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ శివ సుబ్రహ్మణ్య అవధాని, వేద పండితులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# టీటీడీకి రూ.కోటి విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** విజయవాడకు చెందిన మోనిష్ వెంకట సత్యప్రకాష్ అనే భక్తుడు శుక్రవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తరపున ప్రతినిధి భూషణ్ తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు.



# ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత మధుమేహ పరీక్ష

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమైన పరీక్షలు వైద్య సంప్రదింపులు పొందారు. ఈ శిబిరంలో ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ హెచ్‌బిఏ1సి , కంప్లీట్ బ్లడ్ కౌంట్ , సీరం క్రియాటినిన్, లిపిడ్ ప్రొఫైల్ వంటి పరీక్షలతో పాటు నిపుణులైన ఎండోక్రైనాలజిస్ట్ ద్వారా ప్రత్యేక వైద్య సలహాలు అందించబడ్డాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ డా. లిఖిత రెడ్డిబి (కన్సల్టెంట్ ఎండోక్రైనాలజిస్టు) మధుమేహాన్ని కేవలం నియంత్రించడం మాత్రమే కాకుండా, నిపుణులైన ఎండోక్రైనాలజిస్ట్ పర్యవేక్షణలో సరైన ఆహారం, జీవనశైలిలో మార్పులు, క్రమం తప్పని మానిటరింగ్‌తో రివర్స్ చేయవచ్చని ఆమె తెలిపారు. ఇన్సులిన్ రెసిస్టెన్స్ తగ్గించడం, హెచ్‌బిఏ1సి స్థాయిలను క్రమంగా మెరుగుపరచడం, బరువుపై నియంత్రణ, థైరాయిడ్ ఇతర హార్మోన్ అసమతుల్యతలను ముందుగానే గుర్తించడం ద్వారా సంక్లిష్టతలను నివారించవచ్చని తెలిపారు. డా. శ్రీధర్ ముని సిఓఓ, ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ ఎండోక్రైనాలజీ సూపర్ స్పెషాలిటీ సేవలు ప్రతిచోట అందుబాటులో ఉండవని, కానీ ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో నైపుణ్యంకలిగిన ఎండోక్రైనాలజిస్ట్ అందుబాటులో ఉండటం తిరుపతి రాయలసీమ ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. మధుమేహం, హార్మోన్ అసమతుల్యతలు, థైరాయిడ్ సమస్యలు, అడ్రినల్ పిత్తగ్రంథి సంబంధిత వ్యాధులు వంటి అన్ని ఎండోక్రైన్ సమస్యలకు సమగ్ర నిర్ధారణ ఆధునిక చికిత్స అందుబాటులో ఉందని చెప్పారు. ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ (జనసేనపార్టీ నాయకుడు, రీజినల్ కౌన్సిలర్- వాకర్స్ ఇంటర్నేషనల్) మాట్లాడుతూ ఆరోగ్యంపై ప్రజలు శ్రద్ధ చూపాలని, నిత్య నడకలు, ఆరోగ్యకర ఆహారం, సమయానికి పరీక్షలతో మధుమేహాన్ని నియంత్రించుకోవచ్చని సూచించారు. ఇలాంటి ఆరోగ్య శిబిరాలు సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 250 మంది ప్రజలకు ఉచిత పరీక్షలు వైద్య సంప్రదింపులు అందించడాన్ని ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రి ప్రతినిధులు గర్వంగా ప్రకటించారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో భాగంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య శిబిరాలను ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ కొనసాగిస్తుందని తెలిపారు.

# ఘనంగా మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణస్వీకారోత్సవం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీజెండాను ఆవిష్కరించి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీకి కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ కోసం నిరంతరం కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. టిడిపి పార్టీ కార్యకర్తలు నాయకులు మృతి చెందిన వారందరికీ రెండు నిమిషాలు మౌనం పాటించారు. గత కొద్ది నెలల క్రితం పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు మృతితో నా అత్యంత ఆప్త మిత్రుడిని కోల్పోయాను అందుకే రాబోయే జన్మదిన వేడుకలకు నేను దూరంగా ఉంటాను. ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గత వైసిపి పాలనలో చెవిరెడ్డి చెవిరెడ్డి తమ్ముడు వారి నాయకులు చేయని అరాచకాలు దౌర్జన్యాలు దాష్టికాలు ప్రజలకు తెలియంది కాదని, వేటగాడు పక్షుల కోసం గింజలు చల్లి వలతో పట్టినట్టు గత వైసిపి పాలకుడు నియోజకవర్గ ప్రజలకు కానుకలు, డబ్బులను ఎరగా చూపి గెలవాలనుకున్నారు కానీ నియోజకవర్గ ప్రజలు తెలివైన వారిని వైసిపి వాళ్ళు ఎన్ని ఎత్తులు వేసిన చిత్తు చేస్తూ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కావాలన్నా ఉద్దేశంతోనే టిడిపిని గెలిపించారని అన్నారు. మన పాలనలో ఎన్నికలు ఉన్నా, లేకున్నా నిరంతరం ప్రజల్లో ఉందామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు దగ్గర నుండి క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ , బూత్ కమిటీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రతి ఒక్కరు విధిగా పార్టీ విధి విధానాలను పాటించాలని, కమిటీలో ప్రతిఒక్క సభ్యుడు ప్రజలకు అందుబాటులో ఉండి, పార్టీ ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమ పథకాలు ప్రజలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల కోసం వారంలో ఐదు రోజులు చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రజాసమస్యలు తెలుసుకొని వీలైనంతవరకు సత్వరం పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని, మరి కొన్ని సమస్యలు సాధ్యాసాధ్యాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అప్పచెబుతానని నేను కార్యకర్త స్థాయి నుండి ఎమ్మెల్యే వరకు అధినాయకుడు అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ సిద్ధాంతాలకు లోబడి కష్టపడి వచ్చినవాడినే కార్యకర్తనైన, నాయకుడైన, ఎవరినైనా ఒకే విధంగా గౌరవించే పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని తెలియజేశారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవ వేడుకల ద్వారా పార్టీ కేడర్‌లో నూతన ఉత్సాహం రేకెత్తి, బలమైన సంస్థాగత నిర్మాణానికి దోహదం చేస్తుందని అన్నారు. పార్టీలోని సీనియర్ నాయకులు కొత్త కమిటీ సభ్యులను ప్రోత్సహించాలని కోరారు. కొత్త కమిటీలతో తెలుగుదేశం పార్టీ గ్రామం నుండి రాష్ట్ర స్థాయి వరకు మరింత బలపడుతోందని, ఈ వేడుకలు కేవలం ఆచారపరమైనవి కాదు, అవి మన కేడర్‌లో ఐక్యత, ఉత్సాహం, నిబద్ధతకు ప్రతీక అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు, కో క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘ నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## బీహార్ అసెంబ్లీ విజయంపై సంబరాలు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** ఈ రోజు బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో 243 స్థానాలకు గాను 200 లకు పైగా మరొకసారి గెలుపొందిన ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం. బీజేపీ మండల అధ్యక్షులు సత్యవేడు బాలాజీ ఆధ్వర్యంలో మండల బీజేపీ సీనియర్ నాయకులు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి మునికృష్ణయ్య ముఖ్య అతిథిగా



పాల్గొనగ టపాసులు పేలుస్తూ స్వీట్లు అందరికి పంచి పెడుతూ సంభరంగా కొనియాడారు. బాలాజీ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వానికి మరలా మద్దతుగా నిలిచి చారిత్రాత్మకమైన విజయాన్ని అందించిన బీహార్ ప్రజలందరికీ ధన్యవాదములు తెలిపారు. దేశ వ్యాప్తంగా ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అలాగే దేశఅభివృద్ధి దేశ ప్రజల రక్షణ కొరకు తీసుకుంటున్న గొప్ప నిర్ణయాలను దేశ ప్రజలందరూ గమనిస్తున్నారని దేశాన్ని అభివృద్ధి చేయడం నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ వలెనే సాధ్యమని నమ్ముతున్నారని 24 గంటలు అసత్య ప్రచారం చేస్తూ ఓట్ చోరీ ఈవిఎం హాక్ అంటూ దేశంలో ఏదో రకంగా అలజడి సృష్టించాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీకి తమ వంతు బాధ్యతగా గుణపాఠం నేర్పాలని బీహార్ ప్రజలు తమ వంతు బాధ్యతగా ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకుని కాంగ్రెస్ పార్టీకి చెంప పెట్టుగా బదులిచ్చారని బీహార్ ప్రజలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బందారు మోహన్ బాబు, డి శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి జే నరేంద్ర బాబు, మండల సోషల్ మీడియా కన్వీనర్ భువనేష్,నాగభూషణం యువ మోర్చా పార్థసారథి, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## చిన్న పిల్లలతో సింగిల్ విండో ఛైర్మన్ ఆణిముత్యం.నంద కిషోర్ రెడ్డి

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** వరదయ్య పాలెం మండలం అంబూరు పంచాయతీలో నేడు



బాలల దినోత్సవం సందర్భంగా మండల పరిషత్‌స్కూల్‌లో విద్యార్థులకు పుస్తకాలు, పరీక్ష పాడ్‌లు, పెన్నులు, పెన్సిల్‌లు, కంబాక్స్‌లు పంపిణీ చేసి అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని సంతోషం గా ఆట పాటలతో గడుపుతూ మంచి భవిష్యత్ అందివుచ్చుకోవాలని మనసారా కోరుకుంటూ.. మన దేశ మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రు జయంతిని గుర్తు చేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున. పిల్లలతో వున్న బాంధవ్యాన్ని తెలుపుతూ,పిల్లలు నెహ్రూను చాచా నెహ్రూ అని ప్రేమగా పిలిచేవారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, దుర్గారావు,కె శ్రీనివాసు రావు, ఉదయ్ రేఖ వాలంటరీ వర్గాల పాల్గొన్నారు.

## నేడు సూర్యచంద్ర ఫౌండేషన్ ప్రారంభోత్సవ సమావేశం

**తిరుపతి సిటీ,మేజ్ న్యూస్:** శనివారం ఉదయం 9:30 గంటల నుంచి స్థానిక బైరాగిపట్టెడ లోని శ్రీ గంధంనేని శివయ్య భవన్ నందు సూర్యచంద్ర ఫౌండేషన్ యొక్క ప్రారంభోత్సవ సమావేశాన్ని నిర్వహిస్తు న్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏనుగు అంకమ నాయుడు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్ నందు




జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన కవల పిల్లలైనా ఇద్దరు కుమారు లు సూర్య,చంద్రల జన్మదినాన్ని పురస్కరించుకుని ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. వారి జన్మదినం నవంబర్ 15వ తేదీ కాబట్టి, ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సాహితీవేత్త బహుభాషా వేత్త బహు గ్రంధకర్త అయినటువంటి రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ గాలిగుణశేఖర్ రచించిన స్వీయ చరిత్ర సాహిత్యం తో సహజీవనం,శతక ద్వయం,చిన్నారి కథలు పుస్తక ఆవిష్కరణ అలాగే వారి సప్తతి అభినందన సభ ఏర్పాటు చేశామన్నారు. నగరంలోని రచయితలు,సాహితీవేతలు, మేధావులు, భాషా పండితులు, భాషాభిమానులు ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో ఆకుల మల్లేశ్వరరావు, ప్రముఖ సాహితీవేత్త గాలి గుణశేఖర్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## టీడీపీ నేతల కేసులను కొట్టి వేసిన చిత్తూరు జిల్లా కోర్టు

**శాంతిపురం మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలపై




పెట్టిన అక్రమ కేసులను చిత్తూరు కోర్టు కొట్టి వేయడంపై మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. 2022 ఆగస్టు 24వ తేదీన రామకుప్పం మండలం కొంగనపల్లి పంచాయతీ కొల్లుపల్లి వద్ద చోటు చేసుకున్న సంఘటనపై గత ప్రభుత్వం 36 మంది నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం జరిగిందన్నారు. మొత్తం మూడు కేసులకు సంబంధించి కుప్పం చిత్తూరు కోర్టుకు మూడు సంవత్సరాలుగా హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. అయితే రెండు కేసులను గురువారం చిత్తూరు కోర్టు కొట్టి వేసిందన్నారు. మిగిలిన ఇంకా ఒక్క కేసును కూడా కొట్టి వేయాలని హైకోర్టు వారిని కోరుతున్నామన్నారు. తెలుగుదేశం నాయకులు రెండు కేసులు కొట్టివేయడంపై హర్షం సంతోషం వ్యక్తం చేశారు.

## ఇంటింటా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చెయ్యండి

**2002, 2025 ఓటర్ల జాబితాలలో ఓటరుగా నమోదు అయి ఉన్న ఓటరుకి వారి సంతాన ఓటరును అనుసంధానం చేసే ప్రక్రియ మ్యాపింగ్ ఆఫ్ ప్రోజెని వేగవంతం చేయండి**

**ఈఆర్వోఓ/ మున్సిపల్ కమిషనర్ జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య**




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్), 2002 ,2025 ఓటర్ల జాబితా లో నమోదు అయి ఉన్న ఓటరుకు వారి యొక్క సంతాన ఓటర్ల ను అనుసంధానం చేసే ప్రక్రియ (మ్యాపింగ్ ఆఫ్ ప్రోజెని) లపై చీఫ్ ఎలక్ట్రోరల్ అధికారి శుక్రవారం ఉదయం సి.ఈఓ కార్యాలయం విజయవాడ నుండి వివిధ జిల్లాల్లోని ఈఆర్వోఓ, ఏఈఆర్ఓ సూపర్వైజర్స్ బిఎల్‌ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా తిరుపతి నుండి ఈ ఆర్వో ఓ/ మున్సిపల్ కమీషనర్ జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య సంబందిత అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు 2002వ సంవత్స రంలో జరిగిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నాటి ఓటర్ల జాబితాలో గల ఓటర్లను 2025వ సం.లో 35 సం.ల వయస్సు పైబడిన ఓటర్లోతో వెరిఫై చేసి ప్రస్తుత ఓటర్ల జాబితా నందు గుర్తించబడిన నాటి ఓటర్లకు వారి యొక్క వారసులును ( కుమారుడు, కుమార్తె, మనవడు, మనవరాలు) ప్రస్తుత ఓటర్ల జాబితాలో నమోదై వుంటే వీరిని వారితో మ్యాపింగ్ చేసే విధానంపై శిక్షణ ఇచ్చారు. అనంతరం 167-తిరుపతి నియోజకవర్గ ఈఆర్వోఓ మున్సిపల్ కమిషనర్ జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య తిరుపతి జిల్లాలోని బిఎల్ఓలు, సూపర్వైజర్‌లతో 2002, 2025 ఓటర్ల జాబితాలో నమోదు అయి ఉన్న ఓటరుకు వారి కుటుంబంలో గల వారి సంతాన ఓటరు ను అనుసంధానం చేసే ప్రక్రియ పై (మ్యాపింగ్ ఆఫ్ ప్రోజెని) రివ్యూ నిర్వహించారు. తక్కువ పురోగతిలో ఉన్న బిఎల్ఓలు రాబోయే 4రోజులలో ఇంటింటా తిరిగి ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ అమరయ్య, తిరుపతి అర్బన్ తహశీల్దార్ సురేష్ బాబు, ఎలక్షన్ డిటి సుధాకర్ నాయక్, ఈఆర్ఓలు, ఎఈఆర్ఓలు, సూపర్వైజర్లు, బిఎల్ఓలు, డేటా ఆపరేటర్లు జ్ఞాన, జస్వంత్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చిన్నారుల మధ్య ఘనంగా బాలకృష్ణనాయుడు జన్మదిన వేడుకలు



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు రెండో పట్టణంలోని నరసింగ రావు పేట అంగన్వాడీ కేంద్రంలో తిరుపతి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు జన్మదిన వేడుకలను నిర్వహిం చారు. గూడూరు మండల బిజెపి అధ్యక్షులు కె.దయాకర్ ఆధ్వర్యం లో చిన్నారుల నడుమ ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలను అంగన్వాడీ కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు రవీంద్ర బాలకృష్ణగౌడ్, కోశాధికారి నిరంజన్, ఉపాధ్య క్షులు గుమ్మడి శ్రీనివాస్‌యాదవ్ నీలిధనంజయ, బల్లి ప్రభాకర్, జీవి నాయుడు మహిళా మోర్చా నాయకురాలు బాలమణి, ఎస్సీ మోర్చా నాయకులు మధుసూదన్, ఓబీసీ మూర్తి నాయకులు సురేష్, యువ మోర్చా నాయకులు శివకుమార్, దాసరి వెంకటేశ్వర్లు, అన్నమయ్య జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు కష్టమనాయుడు పాల్గొన్నారు.

**పార్టీ బలోపేతానికి కృషి చేయాలి....** గూడూరు అర్బన్ మండల పరిధిలో క్షేత్రస్థాయిలో భారతీయ జనతా పార్టీ కృషి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎస్ దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. తనను కలసిన గూడూరు బిజెపి అధ్యక్షులు కె దయాకర్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ నాయుడులకు సూచించారు. స్వచ్ఛభారత్, మొక్కల నాటటము, మెడికల్ క్యాంపులు నిర్వహించటం పేద విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ లాంటి కార్యక్రమాలను చేయాలని సూచించారు. ఈ సమావేశంలో నగర ప్రధాన కార్యదర్శి పర్చూరు బాలకృష్ణ గౌడ్, నగర్ ఓబిసి అధ్యక్షులు కటికాల సురేష్, కోశాధికారి సిహెచ్ నిరంజన్ పాల్గొన్నారు.

## అభివృద్ధికే పట్టం కట్టిన బీహార్ ఓటర్లు... డాక్టర్ చంద్రప్ప

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** బీహార్ రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి విజయం సాధించడం హర్షించదగ్గ విషయమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చంద్ర కొనియాడారు. శ్రీకాళహస్తి శ్రీ రామ్ నగర్ కాలనీ 109 పోలింగ్ బూత్‌లో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ఆధ్వర్యంలో, బిజెపి రాష్ట్ర నాయకురాలు కంద్రిగ ఉమా, తిరుపతి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఉమా సింగ్, పోలింగ్ బూత్ అధ్యక్షులు అరుణ, బిజెపి కార్యకర్తలు పాల్గొని బాణాసంచా కాల్చి ప్రజానీకానికి స్వీట్లు పంచి పెడుతూ ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. డాక్టర్ చంద్రప్ప మాట్లాడుతూ భారతదేశమంతా నరేంద్ర మోధీ హవానే నడుస్తుం దని ఈ ఎన్నికలు మరొకసారి నిరూపించా యని ఆయన పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలు నుండి బీహార్ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి ప్రజలు మరొకసారి అభివృద్ధికి పట్టం కట్టారని డాక్టర్ చంద్రప్ప అన్నారు. 2014 వ సంవత్సరంలో కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలో అనేక విప్లవాత్మకమైన మార్పులు సంభవించాయని ఆయన గుర్తు చేశారు ప్రపంచంలోని అనేక దేశాలు నరేంద్ర మోడీ పరిపాలనను ప్రశంసిస్తున్నాయని, భారత్ మళ్లీ విశ్వ గురువుగా మారడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు ప్రస్తుతం దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో సమర్థవంతమైన పరిపాలన, అవినీతి రహిత పాలన కొనసాగు తుందని ఆయన వివరించారు భారతదేశంలో 140 కోట్ల మంది ప్రజల సంక్షేమం ప్రగతి లక్ష్యంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఆయన తెలిపారు భారత్ నేడు నరేంద్ర మోడీ పాలనలో సురక్షితంగా ఉందని అనేక దేశాలు భావిస్తున్నాయని ఇప్పటికే దేశంలో కోట్లాది మంది ప్రజలు నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో లబ్ధి పొందుతున్నారని డాక్టర్ చంద్రప్ప అన్నారు.



## ఎస్వీయులో ఘనంగా బాలల దినోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఎస్వీయూ గృహవిజ్ఞాన శాస్త్ర విభాగానికి అనుబంధమైన లాబరేటరీ నుద్ధి సందిల్ నందు బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా పిల్లలకు ఆటల పోటీలు, పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.



కార్యక్రమానికి ముఖ్యఅతిథి గృహవిజ్ఞాన శాస్త్ర విభాగాధిపతి ప్రొ.కె.వి.సుచరిత మాట్లాడుతూ బాల్య దశలో పిల్లల అభివృద్ధికి తప్పక సమతుల ఆహారం అవసరమని, వారి అలవాట్లు గురించి వివరించారు. కార్యక్రమానికి సినియర్ ఆచార్యులు కె.అనురాధ, డా.బి స్వరూపరాణి మాట్లాడుతూ పిల్లలను మొబైల్ ఫోన్స్ కెదురుగా ఉంచి, పనులు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. కార్యక్రమంలో పిల్లలు వినిధి రకాల వేషదారణలలో ఆ పాటతో అలరించారు. కార్యక్రమంలో గృహ విజ్ఞాన శాస్త్ర విభాగం పరిశోధకులు, విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు సుదర్శనమ్మ పాల్గొన్నారు.

## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలం దుగరాజపట్నం గ్రామంలో శుక్రవారం రాష్ట్రీయ గోకుల మిషన్ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం పశు వైద్య శాఖ అధికారులు నిర్వహించారు. పాడి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు డిఎల్డిఏ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ప్రతి మండలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశాల పశు వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి డాక్టర్ మంజుల, వెటర్నరీ అసిస్టెంట్ డాక్టర్ ఇ రాజేష్, వాకాడు వెటర్నరీ అసిస్టెంట్ డాక్టర్ కృష్ణారావు, పాడి రైతులు పాల్గొన్నారు.



## సచివాలయాం, అంగన్వాడిన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ

**వాకాడు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో ఉన్న సచివాలయాన్ని, అంగన్వాడి కేంద్రాన్ని శుక్రవారం ఎం.సాయిప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో ఉన్న పలు రికార్డు పరిశీలించారు. సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుతం ఉన్న సర్వేలను సకాలంలో పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని, ఎటువంటి అవకతవకులు లేకుండా సకాలంలో పూర్తిచేయాలని తెలిపారు. విధులు పట్ల ఎటువంటి అలసత్వం వహించకుండా హాజరు పట్టిక నందు క్రమం తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. అనంతరం కల్లూరు గ్రామంలో ఉండేటటువంటి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ఉన్నటువంటి పిల్లలతో కాసేపు సరదాగా ముచ్చటించి, ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం సరియైన పౌష్టిక ఆహారం పిల్లలకి అందుతుందో లేదో అని పిల్లలని అడిగి తెలుసుకోవడం జరిగింది. స్టాక్ రిజిస్టర్ మరియు పిల్లలు అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సి.హెచ్ సురేష్ బాబు సచివాలయ సిబ్బంది,అంగన్వాడి సిబ్బంది పి.భారతి పాల్గొన్నారు.

## మిని గురుకులంలో కంటి పరీక్షలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని డి.ఎన్.ఆర్ కమ్యూనిటీ హాల్లో రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో మినిగురుకుల విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేశారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎస్వీ రత్నం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత శ్రీకంటి రామ్మోహనరావు దాతృత్వంతో మినీ గురుకులంలో చదివే పేద విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమన విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇక్కడ తమకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తెలియ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి, కార్యదర్శి రాఘవరెడ్డి, వాసుగౌడ్, శ్రీనివాసరావు, ఎం.హరినాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మీ నారాయణ, కోదండరామయ్య, గిరిబాబు, సిద్ధారెడ్డి పాల్గొన్నారు.



## తమిళనాడుకు ఒంటరి ఏనుగు

**కుప్పం, మేజర్‌న్యూస్:** గుంపు నుంచి తెప్పించుకొని కుప్పం మండలం కూర్మానపల్లి పరిసరాల్లో సంచరిస్తూ గురువారం ఓ రైతును పొట్టన పెట్టుకున్న ఒంటరి ఏనుగును అటవీ అధికారులు శుక్రవారం తమిళనాడు అడవులలోకి మళ్లించారు. చిత్తూరు నుంచి వచ్చిన డ్రోన్ నిపుణులు.. డ్రోన్ సహాయంతో ఏనుగును తమిళనాడు రాష్ట్రం హొసూరు సత్యమంగళం అడవులలోకి మళ్లించినట్లు అటవీ శాఖ అధికారులు చెప్పారు. డ్రోన్ తీసుకొచ్చిన ప్రత్యేక నిపుణుడు కూర్మానపల్లి అటవీ ప్రాంతంలో ఎత్తైన ప్రదేశం నుంచి డ్రోన్లను నలు దిశలా ప్రయోగించి ఒంటరి ఏనుగు గమనాన్ని తమిళనాడు వైపు మళ్ళించారు. ప్రస్తుతం ఏనుగు తమిళనాడు అడవులలోకి వెళ్లిపోవడంతో కుప్పం జనంతో పాటు అటవీ అధికారులు ఊపిరి పిలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జయశంకర్, డిఆర్ఓ సమీర్ భాష, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ :ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

### ఎంపిడిఓ ప్రాంగణంలో ప్రజాదర్బార్‌కు అనూహ్య స్పందన




**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం ప్రజా దర్బార్ కార్యక్రమంను ఏర్పాటు చేసిందని సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయ్ శ్రీ అన్నారు.మండలంలోని శుక్రవారం నాడు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి ప్రతి సమస్యకు పరిష్కారం దొరికే విధంగా ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు.సీయం చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారద్యంలోని కూటమి ప్రభుత్వంలో అన్నీ వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.గత వైసీపీ హయాంలో ప్రజల సమస్యలను పట్టించుకోలేదు కాబట్టే ఈ నాడు సమస్యలు వెలువెత్తుతున్నాయన్నారు.మండలంలో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో 50 అర్జీలు రావడం జరిగిందన్నారు. ఎక్కువగా మండలంలో భూసమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. మండలంలోని ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని ప్రజలను కోరారు.మండలంలో పలు ప్రాంతాల నుండి ప్రజలు తమ సమస్యలపై వినతులు అందచేశారని వాటిని త్వరగతిన పరిష్కరించాలని ఆయా శాఖ అధికారులను కోరారు. అదేవిదంగా బాలల దినోత్సవం సందర్భంగా పెళ్లకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి, తహసీల్దార్ సిహెచ్‌హరికృష్ణ, ఎంపిడిఓ ప్రమీలరాణి,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య,బీజేపీ మండల అధ్యక్షులు కలిచేటి నరసింహులు,స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు,చిల్లకూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు కేవి నాయుడు,నాయకులు పేరం రమేష్ నాయుడు,కందమూడి శివకుమార్,శిరసనంభేటీ చైతన్య కృష్ణా రెడ్డి, దువ్వూరు రాకేష్ రెడ్డి, సన్నారెడ్డి వేణు రెడ్డి, ఉదయ్ నాయుడు, అక్కరపల్లి మాధవ్ రెడ్డి,పెళ్లూరు అనిల్ రెడ్డి, నూతలపాటి ప్రసాద్ నాయుడు,కృష్ణా రెడ్డి,పాలచురు నరేంద్ర యాదవ్,వేలూరు హరి నాయుడు, పునబాక పోలయ్య పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత : ఐసిడిఎస్ పీడీ



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యతని మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వరి తెలిపారు. శుక్రవారం చిత్తూరు నగరంలోని గిరింపేట నందలి మున్సిపల్ హైస్కూల్‌లో జిల్లా బాలల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ డి. వెంకటేశ్వరి పాల్గొన్నారు. కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుడు మోహన్ అధ్యక్షత వహించారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి గుణాశేఖర్ రెడ్డి, జిల్లా ప్రొబేషన్ అధికారి లక్ష్మీపతి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి డాక్టర్ సుబ్రహ్మణ్యం, సీడీపీఓ శ్యామ సుగుణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సఖి కేంద్ర సిబ్బంది, అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులు బాలల దినోత్సవం ప్రాముఖ్యతపై ప్రసంగాలు చేసి, పిల్లలకు భవిష్యత్తు లక్ష్యాలు నిర్దేశించుకోవాలి, క్రమశిక్షణ పాటించాలి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పెద్దలను గౌరవించాలి, మాదక ద్రవ్యాలు, క్రైమ్ గ్యాంగులకు దూరంగా ఉండాలని సలహాలు ఇచ్చారు. సంక్షోభాలు లేదా అత్యవసర సమయాల్లో చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 పోలీసు హెల్ప్‌లైన్ 100సేవలను ఉపయోగించుకోవాలని, బాల్య వివాహాలు, బాలల భిక్షాటన, బాల కార్మికులు గమనించినప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్‌కు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ పోటీలలో విజేతలైన పిల్లలను సత్కరించారు. వారికి ప్రశంసా పత్రాలు, పతకాలు, స్మృతిచిహ్నాలు ప్రదానం చేశారు. అకడమిక్‌లో మంచి పప్రతిభ కనబరచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా పుస్తకాలు బహుమతులుగా పంపిణీ చేశారు. బాలల హక్కుల రక్షణకు అందరూ ప్రతిజ్ఞ చేశారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో నరహరి పేట ఉన్నత పాఠశాల నందు బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిజిఎం ట్రస్ట్ చైర్మన్ చెన్నకేశవనాయుడు, మండల విద్యాధికారి గణపతి పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ మండలం ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చెన్నకేశవ నాయుడు మాట్లాడుతూ దేశం భవిష్యత్తుకు పిల్లలే పిల్లలకు మంచివిద్య మంచి విలువలు మంచి ఆరోగ్యము అందించడం మనందరి కర్తవ్యమన్నారు. క్రమశిక్షణతో, మంచి అలవాట్లను చదువు పట్ల ఆసక్తి విద్యార్థిదశ నుంచే అలవరించుకోవాలని సూచించారు. జీవన విలువలు కలిగి ఉండాలని విద్యార్థులకు తెలిపారు. ఎంఈఓ గణపతి మాట్లాడుతూ ప్రపంచం ఎంత వేగంగా మారినా పిల్లల మనసు మాత్రం ప్రేమ ఆదరణ మాత్రమే కోరుకుంటుందని గణపతి తెలిపారు పాఠశాలలో విజ్ఞానం మాత్రమే కాదు సానుభూతి ధైర్యము నైపుణ్యము అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. స్కూల్ కమిటీ చైర్మన్ ఢిల్లీ భాయ్ మాట్లాడుతూ చాచా నెహ్రూ బాలలకు ఇచ్చిన ప్రేమ గుర్తుకే బాలల దినోత్సవం అని తెలిపారు విద్యార్థులే దేశానికి శక్తి భవిష్యత్తు అని మీరు ఎక్కడ ఎదిగిన మంచి తనం దయ శ్రమ మీకు ముందుకు నడిపిస్తాయన్నారు. గురువులు పిల్లలకు కేవలం సరదా కార్యక్రమాలు మాత్రమే కాకుండా మంచి అలవాట్లు స్నేహం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే మంచి అలవాటులను పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం తనిఖీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులకు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. విద్యార్థులకు విద్యా సామాగ్రి, క్రికెట్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.





## కన్నుల పండుగగా ఆలయ కుంభాభిషేకం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండల పరిధిలోని గుండ్లనాయనపల్లిలో శుక్రవారం శ్రీ



వినాయకస్వామి, ప్రసన్న మారెమ్మ, నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన, ఆలయ కుంభాభిషేకం ఘనంగా జరిగింది. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ దేవతామూర్తులకు పట్టు వస్త్రాలు సమర్పించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుప్పం ప్రాంత దేవాలయాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలంటూ పూజలు నిర్వహించారు.

## బిజెపి గెలుపొందినందుకు కూటమి నాయకులు సంబరాలు

**పుంగనూరు మేజర్‌న్యూస్:** బీహార్ ఎలక్షన్స్‌లో భారతీయ జనతా పార్టీ అత్యధిక  మెజార్టీతో విజయం సాధించిన  నందుకు  కూటమి నాయకులు శుక్రవారం పట్టణంలో టపాకాయలు పేల్చి కేకులు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇండియన్ సర్కార్‌పై ప్రజల నమ్మకంతో బీహార్లో అత్యధికంగా ఉన్నటువంటి మైనారిటీవర్గం కూడా నేడు భారతీయ జనతా పార్టీ పట్ల , ప్రధాని నరేంద్ర మోడీ పట్ల విశ్వాసంగా  ఉంది అనడానికినేటి రిజల్ట్స్ అందుకు సాక్ష్యం  అన్నారు. బీహార్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షుడు మాధవరెడ్డి, ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు సి.వి.రెడ్డి,జిల్లా సోషల్ మీడియాఇంచార్జ్ నరేష్ రాయల్, సింగల్‌విండో చైర్మన్ పగడాలరమణ, స్టేట్ కౌన్సిల్ మెంబర్ మల్లికారాణి ,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బాబు, చంద్రరాజు ,టీవీఎస్ ప్రసాద్, అరవపల్లి వెంకటరెడ్డి,దిలీప్,నాగరాజు ,రమేష్, రాజారెడ్డి, జంగాల ఉమామహేష్, అమర్ నారాయణ, శివయ్య, ఆదినారాయణ, నాగరాజా,నారాయణ,చిన్న విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## 175 పశువులకు ఉచిత వైద్య సేవలు

**రొంపిచెర్ల-మేజర్‌న్యూస్:** 175 పశువులకు ఉచిత వైద్య సేవలు అందించినట్లు రొంపిచెర్ల మండల పశువైద్యాధికారిని డాక్టర్ ఉష తెలిపారు. రొంపిచెర్ల మండలంలోని బండకిందపల్లి గ్రామ పంచాయతీ, మట్లోళ్లపల్లిలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆంధ్ర ప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ



ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా 122 పశువులకు పిడుదుల మందు పిచికారి చేశామన్నారు. 36 దూడలకు నట్టల నివారణ మందు పంపిణీ చేసి, 17 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేయడం జరిగిందన్నారు. అదే విధంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి పశువులు ఏడాది కో దూడ కార్యక్రమం, దూడల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పెయ్యదూడలను పుట్టించే కార్యక్రమం గురించి అవగాహన కల్పించామని తెలిపారు. రైతులకు మినరల్ మిక్చర్ ప్యాకెట్లను పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు డాక్టర్ ఉష, డాక్టర్ చిరంజీవి, డాక్టర్ శ్రీహరి, డాక్టర్ తబ్రెజ్ బాషా, డాక్టర్ చందన ప్రియ, పశు వైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయొద్దు

### మెడికల్ కళాశాలలు ప్రైవేట్ పరం చేయరాదు

**రొంపిచెర్ల-మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం



చేయరాదని వైఎస్సార్సీపీ రొంపిచెర్ల గ్రామపంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎల్. మహబూబ్ బాషా తెలిపారు. శుక్రవారం మండలంలోని రొంపిచెర్ల గ్రామపంచాయతీ, ముత్యాలమ్మ గుడివీధిలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయడానికి చూస్తుందన్నారు. వైద్య కళాశాలలను ప్రయివేటీకరించడం అంటే పేదలకు విద్య, వైద్యం దూరం చేయడమేనన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు అల్లాబక్షు, మంజూర్, గురునాథ్, ఓబులేష్, బావాజీ సాహెబ్, ఐడియా కాలేషా, ఖలీల్, బరకత్, బబ్లూ, శ్రీకాంత్, సబిల్, మస్తాన్, నస్రుద్దీన్, నిజాముద్దీన్, ఇజాజ్, షాహుల్, మస్తాన్, బావాజాన్ పాల్గొన్నారు.

## ఇకపై విద్యుత్ చెల్లింపులు యాప్‌లోనే

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం రెస్కో పరిధిలో ఇంక పై చెల్లించే బకాయిలను యాప్ ద్వారా కూడా  చేయవచ్చు అని రెస్కో చైర్మన్ ప్రతాప్ కుమార్ చెప్పారు.కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంఘం లిమిటెడ్  విద్యుత్ వినియోగదారుల కోసం రెస్కో లో కన్స్యూమర్ మొబైల్ యాప్ రూపొందించడం జరిగిందని ఇందులో చెల్లింపులతో పాటు, పిర్యాదులు, సమస్యలు ఇందులోనే నమోదు చేసుకోవచ్చు అని చెప్పారు. యాప్ రావడంతో ఇకపై బిల్లులు చెల్లింపు ఇతర విషయాలు కార్యాలయం వద్దకు వచ్చే సమయం, ఖర్చులు తగ్గిందన్నారు. ఈ యాప్ ను ఉపయోగించి వినియోగదారులు  విద్యుత్ సేవలను మరింత మెరుగైన, వేగవంతమైన, సౌకర్యవంతమైన సేవలను ఉచితముగా పొందవచ్చని తెలిపారు. ఈ యాప్‌లో బిల్లు తనిఖీ, బిల్లు చెల్లింపులు, ఖాతా కాపీ,ఫిర్యాదు నమోదు,సిబ్బంది సంప్రదింపు వంటి వివరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా స్మార్ట్ ఉన్న ప్రతి ఒక్కరూ ఫోన్‌లో గూగుల్ ప్లే స్టోరికి వెళ్ళియాప్‌ను డౌన్లోడ్ చేసుకొని విద్యుత్ సర్వీసులను నమోదు చేసుకుంటే.... రెస్కో సేవలను ఆస్వాదించవచ్చు అని తెలిపారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలోని హాకింగ్ ఇంటర్నేషనల్



స్కూల్ నందు శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.భారత మొట్టమొదటి ప్రధాని చాచానెహ్రూ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం చిల్డ్రన్స్ డే సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో గేలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసారు. పాఠశాల



చైర్మన్ ఆఫీస్ మాట్లాడుతూ చిన్నారులను నెహ్రూ గులాబీతో పోల్చేవారని, అందుకే ఎల్లప్పుడూ నెహ్రూ గులాబీ ధరించేవారన్నారు.నేటి బాలలే రేపటి పౌరులంటూ విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. సమాజంలోని చెడుకు పిల్లలు దూరంగా ఉండాలని అందుకు తల్లి దండ్రుల పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలన్నారు. నేటి సమాజంలో విద్యార్థులను చెడు మార్గం వైపు ఉసిగొల్పుతున్న మొబైల్ ఫోన్స్‌కు దూరంగా విద్యార్థులు ఉండాలని తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు.

## జిల్లా కలెక్టర్‌ని కలసిన ఏపీఐఐసీ డైరెక్టర్

**కుప్పం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రేమ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.శుక్రవారం ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకుని, శాలువతో సత్కరించారు. ఏపీఐఐసి సంబంధించి చేపట్టవలసిన డెవెలప్, పెండింగ్ అంశాలు మొదలైన అంశాల గురించి పలు సమస్యలపై చర్చించినట్లు ప్రేమ్ కుమార్ తెలిపారు.



## నేటి బాలలే రేపటి పౌరులు-ఎస్ఐ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** నేటిబాలలే రేపటి పౌరులని వెదురు కుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవంను పురస్కరించుకొని మండలంలోని పచ్చికాపలం బాలుర వసతి గృహంలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి బాలల దినోత్సవంను జరుపుకున్నారు. ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని వివిధ రంగాల్లో రాణించాలని కోరారు.



## రికార్డులు సక్రమంగా లేకుండా గ్రానైట్ తరలిస్తున్న రెండు లారీలు పట్టివేత

**బంగారు పాల్యం, మేజర్‌న్యూస్:** బంగారు పాల్యం మండల కేంద్రం అయిన ఎంబిటి రోడ్డు నందు రాత్రివేళ వాహనాల రికార్డులు పరిశీలన చెకింగ్ చేయుచున్న పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కత్తి శ్రీనివాసులు, ఆధ్వర్యంలో బంగారుపాలెం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ టీ ప్రసాద్, పోలీసు సిబ్బందితో రికార్డులను పరిశీలిస్తుండగా రెండు గ్రానైట్ లారీలు పుంగునూరు వైపు నుండి ఒంగోలుకు వెళుతున్న రెండు లారీలు ఆపి రికార్డులు పరిశీలించగా, సరైన రికార్డులు లేనందువలన లారీ డ్రైవర్ సరిగా సమాధానం తెలియజేయునందు వలన సీఐ, ఎస్సై, సంబంధింత మైన్స్ అధికారులుకు సమాచారం తెలియజేసినా పోలీస్ సిఐ కత్తి శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఎస్ఐ ప్రసాదు మైన్స్ అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగినది.



## మాలమహానాడు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**రొంపిచెర్ల-మేజర్‌న్యూస్:** మదనపల్లిలో ఈనెల 16న జరిగే మాల మహానాడు రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ కోరారు. రొంపిచెర్ల మండలంలోని, బొమ్మయ్యగారి పల్లి పంచాయతీ, గుట్టకింద హరిజన వాడలో కరపత్రాలను ఆవిష్కరించి పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా, మదనపల్లి సీఎస్ఐ, జెసీఎం హాలులో జరిగే రాష్ట్ర మహా సభలను పెద్ద ఎత్తున మాలలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. మాలమహానాడు తన లక్ష్యాలను సాధించడానికి ఈసభ ఒకవేదిక కానుందని, 2011 జనాభా లెక్కల ఆధారంగా ఆశాస్త్రీయంగా కుట్రపూరిత విధానాలతో ఎస్సీ వర్గీకరణ జరిగిందన్నారు. దీనికి నిరసనగా రాష్ట్ర మాలమహానాడు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా మాలలకు జరిగిన అన్యాయంపై ప్రశ్నించడం జరుగుతుందన్నారు. మాలలపై కిరాతకంగా జరుగుతున్న దాడులు, సాంఘిక బహిష్కరణలు వంటి ఘోర విపత్తులు విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మహాసభలకు ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలోని మాల మేధావులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని మాలమహానాడు రాష్ట్ర మహాసభలను అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మాలలు ఆత్మగౌరవంతో తమ హక్కులను సాధించు కొనుటకు రాష్ట్ర మహాసభల్లో పెద్ద ఎత్తున పాల్గొని, మాలమహానాడు రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పీలేరు మండల అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్, డి.బి. యస్.యఫ్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బద్దె భాను ప్రకాష్, నాగరాజు, ముత్యాలు, దొరస్వామి, శ్రీనివాసులు, గీతా, క్రిష్ణమ్మ, రెడ్డమ్మ, నరసింహులు, బాలు, మనోజ్, రెడ్డప్ప, వెంకటరమణ నడిపన్న, గంగులయ్య, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



## సతీష్ కుమార్ ది హత్యా.. ఆత్మహత్యా?

**తిరుపతి సిటీ,మేజర్‌న్యూస్:** టీటీడీ పరకామణి కేసు విచారణలో ఉండగా సివిఎస్ఓ సతీష్ కుమార్ చనిపోవడం పలు అనుమానాలకి తావిస్తుందని తిరుపతి పార్లమెంట్



అధ్యక్షుడు, రాష్ట్ర యాదవకార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్‌అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ప్రెస్‌క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిట్ విచారణకు హాజరయ్యే క్రమంలో కోమలి రైల్వే స్టేషన్ పట్టాల వద్ద శవమై తేలడం ఏంటి అని, ఇతని మరణం వెనుక వైసిపి హస్తం వుందని, విచారణలో భాగంగా ముందుగా టిటిడి మాజీ ఈవో ధర్మారెడ్డి, టీటీడీ మాజీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిని విచారించాలని, అప్పుడే అసలు దోషులు బయట వస్తారని తెలిపారు. ఏదేమైనా నిజానిజాలు తొందరలో బయటపడతాయని, వెంకటేశ్వరస్వామి ఎవరిని వదలడని ఈ పాప పుణ్యాలన్ని దేవుడే చూస్తాడని అన్నారు.